నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
సోమవారం | సెప్టెంబర్ 02, 2024 | www.navatelangana.com

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బెక్కరి అనితను ఆదివారం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సాలె మహ్మద్ కుటుంబం ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌ను న్యూటౌన్ లోని తమ నివాసానికి ఆహ్వానించి మాజీ కౌన్సిలర్ ఫాతిమున్నీ సాబేగం,యువ నాయకుడు మహ్మద్ ఇమ్రాన్ శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ నాయకురాలు బెక్కరి అనితను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకం చేయ డం సంతోషంగా ఉందన్నారు. అనిత ను చైర్మన్ గా నియామకం చేసినందుకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమానికి అనిత కృషి చేస్తారని అన్నారు. భవిష్యత్తులో ఆమె మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఎర్రవల్ల రాములుకు డాక్టరేట్

నవతెలంగాణ- మహమ్మదాబాద్



మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ ఎర్రవల్ల రాములు పరిగి నియోజకవర్గంలో అనేక సామాజిక సేవలు అందించిన రాములకు అరుదైన గౌరవం దక్కింది.ఆదివారం చెన్నైలో... భారతీయ విద్యాభవన్‌లో జరిగిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీలో గౌరవ డాక్టరేట్ సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ చైర్మన్ మానుమేల్, రిటైర్డ్ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సంపత్ కుమార్, రిటైర్డ్ జడ్జి వెంకటాచం,డాక్టర్ వాళ్లరమ్మతి, ప్రొఫెసర్ రజిని డాక్టరేట్ రావడంతో మండల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

నిండుకుండలా హేమసముద్రం

- జూరాలను తలపిస్తున్న చెరువు



నవతెలంగాణ-హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్‌లో ఉన్న హేమ సముద్రం చెరువు నిండి నిండు కుండలా కనిపిస్తుంది.రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి.మీరు అత్యధి కంగా చెరువులోకి రావడంతో రెండు అలుగులు పారు తున్నాయి. రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలు లేని పరిస్థితి కనిపిస్తుంది.పశువులకు ఇబ్బందులు కలిగే పరిస్థితి నెల కొన్నది.నిండుకుండలా హేమ సముద్రం చెరువు మరో జూరాల లా కనిపిస్తుంది.

కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- మిడ్జిల్



జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. భారీ వర్షాల కారణంగా పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు రావడంతో విద్యార్థులకు ఇబ్బంది రావద్దని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. సీజన్లో వచ్చే వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థినిలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే పాఠశాల సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణలోకి వరద పరావడంతో తహసీల్దార్ రాజు నాయక్ సమాచారం అందించడంతో నీటిని పాఠశాల ఆవరణలో రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు.వరద నీరు చేరడం వల్ల విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగుజాగ్రత్తలు తీసుకునవలెనని స్పెషల్ ఆఫీసర్ కు సూచించారు.కార్యక్రమంలో మిడ్జిల్ మండల తహసీల్దార్, సీఎంఒ బాలు యాదవ్ బైకాని,ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, మండల నోడల్ అధికారి సుధాకర్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కవిత పాల్గొన్నారు.

వర్షాలతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు, రాష్ట్ర నాయకులు కే గోపాల్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆదివారం,శనివారంరాత్రి ఎడతెరిపిలేని భారీ వర్షాల వల్ల ఉమ్మడి జిల్లాలోనూ, మహబూబ్నగర్ పట్టణంలోనూ భారీ వర్షాలకు పట్టణంలోని పలు కాలనీలు జలమయమై వేలాదిమంది కుటు ంబాలు ఇబ్బందుల గురయ్యారని తెలిపారు. కాలనీలు సముద్రాలను తలపిస్తూ, వర్షపుతో నీరు పలు కాలనీలు ముంపుకు గురయ్యాయని తెలిపారు. జిల్లాలో పలు చెరువులు, కుంటలు, వాగులు నిండి అలుగులు పారడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఇబ్బందుల పాలయ్యారని, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు.భోజన వసతి,బట్టలు కుటుంబానికి 25 కిలోల బియ్యం,ఆహార వస్తువులు పదివేల రూపాయలు తక్షణం పంపిణీ చేయాలన్నారు.ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలో జగ్జీవన్ రాం నగర్, పీర్ల బావి, రామయ్య బౌలి, బికే రెడ్డి కాలనీ ,న్యూ టౌను, కృరుని శెట్టి కాలనీ, శ్రీనివాస్ కాలనీ ,లక్ష్మీ నగర్, కాలనీ తదితర అనేక కాలనీలు జలదిగ్బంధంలో ఉన్నాయన్నారు.జిల్లా రెవెన్యూ యంత్రాంగం ,పోలీసు, పంచాయతి రాజు, మున్సిపల్ వ్యవస్థలు సమన్వయంతో తగిన జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.

అగని వర్షాలు.. రాకపోకలకు అంతరాయం

- భారీ వర్షానికి తెగిన రోడ్లు
- ఇబ్బందుల్లో ప్రజలు

నవతెలంగాణ- హన్వాడ


గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండి వాగులు వంకలు పొంగిపొర్లిపోయడంతో తాండూర్ మహబూబ్నగర్ రోడ్డు తెగిపోయింది ఈ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి ఇబ్రహీంబాదులోని వేమసముద్రం తిరుమలగిరి సుంకర చెరువు బేరిని కుంట అలుగులు పాడుతున్నాయి.మహ్మదాబాద్ ఇబ్రహీం బాదు హైవే రోడ్డుపైన బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయి భారీ వర్షానికి నీరు వచ్చి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు తెగిపోయాయి ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి.ఇబ్రహీంబాద్ తిరుమలగిరి పుల్పోన్పల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి నిత్యవసర సరుకులు తీసుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మహమ్మదాబాద్ కు వెళ్లి తీసుకొచ్చుకునే వారు ఈ రోడ్లు తెగిపోవడంతో ఎక్కడ వెళ్లలేకుని పరిస్థితి ఉన్నది ఈ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేసినట్లయితే ఇలాంటి పరిస్థితి రాదని పలువురు పేర్కొంటున్నారు

రోడ్డు నిర్మాణం ఆలస్యం చేశారు : నీరటి శ్రీనివాసులు

ఎన్ హెచ్ 167 మహబూబ్‌నగర్ తాండూరు రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగింది. పనులు వేగంగా చేయడంలో అధికారులు కాంట్రాక్టర్లు విఫలమయ్యారు.మూడు నాలుగు గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణం పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలి

వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

మహమ్మదాబాద్/గండీడ్



భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. రానున్న రెండు మూడురోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షంలో పశువుల కాపరులు తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే 100 నెంబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,అలాగే సోమవారం సైతం భారీ ,అతి భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటుఅన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల జిల్లాలోని ప్రభుత్వప్రయివేటు అన్ని విద్యా సంస్థల యజమాన్యాలు సోమవారం విద్యా సంస్థలను తెరవవద్దని ఆమె ఆదేశించారు.జిల్లా యంత్రాంగం ఆదేశాలను కాదని ఎవరైనా విద్యాసంస్థలను తెరిచినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

వణికించిన వరుణుడు

- పాలమూరులో వర్షం
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- శ్రీశైలం రహదారిపై విరిగిపడిన కొండచరియలు
- నేలమట్టం అవుతున్న మట్టి ఇండ్లు
- భయం గుప్పిట్లో ప్రజలు

నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు పాలమూరు జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. శనివారం ఉదయం 9 గంటల నుంచి ఆదివారం ఉదయం 9 గంటలలో ఉమ్మడి జిల్లాలో 100 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. కొన్ని చోట్ల కుండ పోత వర్షం మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలతో ఖరీఫ్ సాగుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉండే దుందుబీ నది ప్రమాదకరంగా ప్రవహిస్తోంది.పలుచోట్ల రాకపోకలకు అంతరాయం కల్గుతోంది. శ్రీశైలం మున్ననూర్ రహదారి సమీపంలోని దోమల పెంట దగ్గర కొండ చరియలు విరిగిపడి వాహనాలు ఎక్కడి కక్కడ నిలిచిపోయాయి.ఉమామహేశ్వర దేవాలయం కొండపై నుంచి జలపాతాలతో దేవస్థానం మొత్తం జలమయం అయ్యింది. ఇక అనేక చోట్ల మట్టి ఇళ్లు ప్రహరీగోడలు నేలమట్టం అయ్యాయి. జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



న్సిపల్ అధికారులు అప్రమతంగా ఉండాలని ఎమ్మెల్యేలు, మున్సిపల్ కమిషనర్ ఎన్ని చెప్పినా.. పకృతి విధ్వంసం ఆగడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని 13వార్డు బాబు జగ్జీవన్ నగర్ రాంనగర్ కాలనీలో నీళ్ల ఇండ్లలోకి వచ్చాయి.రాత్రి మొత్తం జాగారమే. తిండి గింజలు, బట్టలు, వెుుత్తం తడిసి ముద్దయాయని ప్రజలు తెలిపారు. చైతన్య పాఠశాల మొదలు కొని కల్వర్టు దాక నీళ్ల చేరడంతో కాలనీ చెరువును తలపిస్తోంది.కోయిల్‌సాగర్ గేట్లు 13 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదలినారు.జూరాల46 గేట్లు, శ్రీశైలం 10 గేట్లను ఎత్తి కిందికి నీటిని వదులుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో దుందుబీనది వరద పోటెత్తింది. మూడు జిల్లాల పరిధిలో ఉండే ఈ నది పంట పొలాలను ముంచెత్తింది. నాగనూల్ వాగు చిన్న వాగు వచ్చి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిరంతరం వర్షం కారణంగా అనేక ఇళ్లు నేలమట్టం అయ్యాయి. తాడూరు మండలం గుంతకోడూరు. గ్రామానికి చెందిన చింతకాయల వెంకటేష్ ఇల్లు వర్షానికి కూలిపోయింది. దీంతో ఆకుటుంభం రోడ్డున పడింది. తిమ్మాజీపేట ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ నేలమట్టం అయ్యింది. వనపర్తి తాళ్ల చెరువు నిండి పోయింది. చిక్కెవల్లి వాగులో ఓ మహిళ కొట్టుకపోయి చనిపోయింది. పెబ్బేర్ మండలం శ్రీరంగాపూర్ వెంకటాపూర్ వంతెన తెగిపోయింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. ముఖ్యంగా శ్రీశైలం మన్ననూర్ మధ్య దోమలపెట దగ్గర కొండ చరియలు విరిగి పడి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. దీంతో వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇక ఉమామహేశ్వరం కొండ చరియల నుంచి నీరు ఉధృతంగా వస్తున్నాయి. ఊరుకొండ చెరువు అలుగు బారుతోంది. గద్వాల జిల్లా లో వర్షాం బారీగా కురిసింది. వాగులు వంకలు పొంగి పోర్లుతున్నాయి. కుంటవీది, రాతిబురుజు కాలనీలు జలమయం అయ్యాయి.నారాయణపేట కొండారెడ్డి పల్లి చెరువు అలుగు పారుతుంది. నారాణపేట జిల్లా మద్దూర్ మండలం ఎక్కమేడు గ్రామంలో ఇళ్లు కూలి తల్లి కూతురు మృతి చెందారు.మండలం కేంద్రంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మున్సిపల్ అధికారులు లోతట్టు ప్రాంతాల నుండి నీటిని తోడాలని పలు పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆదుకోవాలి

జిల్లాలో బారీ వర్షాలు కురుస్తున్నాయి. అధికారులు తక్షణ రక్షణ చర్యలు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని బాబుజగ్జీవన్‌రాం కాలనీలో వరద నీటితో కాలనీ మొత్తం జలమయం అయ్యింది. కొన్నింట్లోకి వరద నీరు వచ్చి చేరింది. రాత్రి పూట కంటిమీద కునుకు లేకుండా పోయింది. అధికారులు అప్రమతంతో కాలనీ వాసులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి. ముఖ్యంగా వారికి ఉదయం మధ్యహ్నం,రాత్రిపూట భోజన ఏర్పాటు చేయాలి.

ఎ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్



హన్వాడలో..

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



రానున్న రెండు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినందున అన్ని జిల్లాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.భారీ వర్షాలపై ఆదివారం రాష్ట్ర రెవెన్యూ , సమాచర, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి,డిజిపి లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ,జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు డిప్యూటీ సి ఎం ఖమ్మం నుండి హాజరయ్యారు. శనివారం, ఆదివారం కురిసిన భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా జిల్లా యంత్రాంగాలు తీసుకున్న చర్యల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే విధంగా రానున్న రెండు రోజులు పనిచేయాలని కోరారు. రెవెన్యూ ,పోలీస్ తో పాటు, ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. ఒకవేళ ఎక్కడైనా విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లయితే తక్షణమే పునరుద్ధరి ంచాలని ఆదేశించారు.వర్షం,అలాగే స్థానిక పరిస్థితులను బట్టి సోమవారం పాఠశా లలకు సెలవులు ప్రకటించాలని ఆయన జిల్లా కలెక్టర్లుకు సూచించారు.రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా చూడాలని, నష్టం తక్కువగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి,జిల్లా ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, రెవెన్యూ పోలీస్ పంచాయ తీరాజ్, ఆర్అండ్‌బి ,ఇరిగేషన్, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

దేశానికి అన్నంపెట్టే రైతన్నలకు అండగా ఉందాం

- వ్యవసాయ కళాశాల విద్యార్థి భవన శ్రీ

నవతెలంగాణ-మిడ్జిల్

దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు ప్రజలందరూ కూడా అండగా ఉండాలని గత మూడు సంవత్సరాల నుండి రైతుల నుండి ఎన్నో విషయాలను తెలుసుకున్నామని పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థి భవనశ్రీ అన్నారు. ఆదివారం మండలంలోని దోనూరు గ్రామంలో నాగరకర్నూల్ జిల్లాలోని పాలెం వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు వారి వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం నిర్వహించారు. వీటిలో భాగంగా వివిధ చిత్ర పటాలు వేసి గ్రామ రైతులకు చపాతి పటం, సమయ సూచి, సాంఘిక పటం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలొ విద్యార్థినిలు భువన శ్రీ, గ్రీష్మ, వర్ష, శ్రేయ, సుప్రజ,రైతు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

నవతెలంగాణ జడ్చర్ల



జడ్చర్ల మండలం ,పట్టణ ప్రాంతాలల్లో మూడు రోజుల నుంచి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్నాయని ఎమ్మె ల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. సిగ్నల్ గడ్డ నుండి నేతాజీ చౌరస్తా వెళ్లె దారిలో భారీగా నీళ్ల రావడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలిగి ంది. పట్టణంలోని శాంతినగర్ మరియు మూడో వార్డు లోని రాజీవ్ నగర్ కాలనీలో కూలిన ఇల్లును ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పరామర్శించారు. వర్షాలకు చెరువులు కుంటలు నిండి రోడ్ల పై ప్రవహిస్తు న్నాయని భారీ వర్షాలకు పలు గ్రామాలలో రాకపోకలు స్తంభించా యన్నారు. జడ్చర్ల పట్టణంలోని పద్మావతి కాలనీలో ఊరకుంట చెరువు నుండి కాలనీలోకి నీరు చేరిందన్నారు.. అలాగే సిగ్నల్ గడ్డ నుండి నేతాజీ చౌరస్తా వెళ్లె దారిలో భారీగా నీళ్ల రావడంతో ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలిగిందన్నారు. పట్టణంలోని శాంతినగర్ మూడవ వార్డు లోని రాజీవ్ నగర్ కాలనీలో కూలిన ఇల్లును ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే నల్లకుంట లోని నాళాలను వర్షపు నీళ్ల రోడ్డు పైకి రాకుండా జెసిబి సాయంతో నల్లకుంటలోనికి వరద నీటిని మళ్ళించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరి స్తానని హామీనిచ్చారు. చర్లపల్లి దగ్గర ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ,ఎస్పీ జానకి, డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐ ఆదిరెడ్డి పరిశీలించారు. కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలని చెప్పారు

తెగిన రోడ్లు.. నిలిచిన రాకపోకలు

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



హన్వాడలో..

నవతెలంగాణ- హన్వాడ

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో తాండూర్ మహబూబ్‌నగర్ ప్రధాన రహదారి రోడ్డు ఇబ్రహీంబాద్ దగ్గర బెరోనికుంట కుంట సమీపంలో తెగిపోయింది. ఇబ్రహీంబాద్ మహ్మదాబాద్ మధ్యలో ఉన్న తాత్కాలిక రోడ్డు తెగిపోయింది. దీంతో ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి స్థానిక ఎమ్మెల్యే మెన్నం శ్రీనివాస్ రెడ్డి అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆర్డిఓ నవీన్ పరిశీలి ంచారు. రాకపోకలు ఇబ్బందులు ఉన్నాయని ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ సంద ర్భంగా వారు ఎన్హెచ్ 167 కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే రాకపోకలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, మహేందర్ వెంకటయ్య ,నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు పేట సత్యారెడ్డి జోగు వాసు వెంకట రాములు స్వరూప రెడ్డి యాదయ్య మల్లేష్ మాసయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

ఇబ్రహీంబాద్ దగ్గర తెగిపోయిన రోడ్డును మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు నుంచి తాండూర్ మహబూబ్‌నగర్ రోడ్డు ఇబ్రహీంబాద్ దగ్గర తెగిపోయిందన్నారు. ప్రజలు అప్ర మత్తంగా ఉండాలనిన్నారు మంత్రి వెంట నరేందర్ ,మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ ,నాయ కులు జంబులయ్యనాగన్న,కురుమూర్తి గౌడ్ పాల్గొన్నారు.

మిడ్జిల్:మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో భారీ వర్షం కురవడంతో మండలంలోని అన్ని గ్రామాలల్లో ఉన్న చెరువులు అలుగు పారుతున్నాయి.కస్తూర్బా పాఠశాల ఆవరణలోకి వరదనీరు వచ్చి చేరింది. జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై భారీగా వరద రావడంతో వాన దారులకు ఇబ్బందులకు గుంయ్యారు. ప్రభుత్వ ఆస్పత్రిలోకి వరద నీరు వచ్చి చేరడంతో తాత్కాలికంగా సబ్ సెంటరుకు మందులు తరలించి రోగులకు అందిస్తున్నారు. తహసీల్దార్ రాజు నాయక్, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మండల నాయకులు రాజేశ్వర్, బాల్ రెడ్డి, తిరుపతి, రమేష్, మండల శాఖ అధికారులు వరదలను పరిశీలించారు. ప్రజలు ఎవరు కూడా వాగుల వద్దకు చెరువుల వద్దకు వెళ్ళవద్దని సూచించారు. వ్యవసాయఅధికారులతోటి నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను ఆదుకో వాలని ఎంపీపీ సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు.

అలుగు పారుతున్న చెరువులు..
ఆనందంలో అన్నదాతలు..

గండీడ్ /మహమ్మదాబాద్ : గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఉమ్మడి గండీడ్ మండల వ్యాప్తంగా ఆదివారం చెరువులు,కుంటలకు జలకళ వచ్చింది. ఎగువ ప్రాంతంలో ఉన్న చెరువులు,కుంటలు పూర్తిగా నిండిపోవడంతో సాలార్ నగర్ ప్రాజెక్ట్ అలుగు పారుతుంది.అలుగు పారడంతో స్థానికులు, చిన్నవార్వాల్, పెద్దవార్వాల్,తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు చూడటానికి తరలివచ్చారు.

స్తంభించిన రాకపోకలు..

నేషనల్ హైవే 167ఎన్. పనుల వలన మహమ్మదాబాద్ శివారులోనిఇబ్రహీంబాద్ గేటు మధ్యలో బ్రిడ్జి పనులు నెమ్మదిగా సాగడంతో భారీ వర్షాల వలన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు తెగిపోవడంతో మహబూబ్ నగర్ తాండూర్ రాకపోకలు బంద్ అయ్యాయి.అక్కడికి చేరుకున్న ఎస్ఐ శేఖర్ రెడ్డి ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు.ఎవరు రోడ్డు దాటే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు.



మిడ్జిల్‌లో..



గండీడ్‌లో..

ఖానాపూర్ కూలిన ఇల్లు

నవతెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలోని అడికే వెంకటయ్య ఇల్లు రాత్రి కూలింది. వెంకటయ్యకు ఎలా ంటి ప్రమాదం జరగలేదు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మచ్చుందర్,వడ్ల గిరి ప్రసాద్ ఉన్నారు.

నారాయణపేటలో జిల్లాలో విషాదం

తల్లి కూతురు మృతి

నవతెలంగాణ- నారాయణపేట

నారాయణపేట జిల్లాలో మద్దూరు మండలం ఎక్కమేడు గ్రామంలో ఇల్లు కూలి తల్లి కూతురు మృతి చెందిన విషయం తెలిసిందే. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన హనమ్మ 75. అంజిలమ్మ 38. శనివారం రాత్రి ఇంట్లో పడుకున్నారు. రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షానికి తడిసిన ఇల్లు కూలడంతో ఇద్దరు మృతి చెందారు.దీంతో గ్రామంలో విషాదం నెలకొన్నది.

ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



అండగా ఉంటామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం భారీ వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలు నీటముండిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. గత రాత్రి మహబూబ్ నగర్ పట్టణం లో కురిసిన భారీ వర్షాలకు జగ్జీవన్ రాం నగర్‌లో చాలా ఇండ్లకు నీరు రావడంతో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్‌కు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కి ఎమ్మెల్యే గారు ఆదేశాలు జారీ చేయడంతో భారీ వర్షాలకు నిరాశ్రయులైన వారిని కమిటీ హాల్లో పునరావాసం కల్పించారు.నిరాశ్రయులైన వారికి పునరావాస కేంద్రం లో ఎమ్మెల్యే భోజనం అందించి భరోసా ఇచ్చారు. మీకు ఏ సమస్య వచ్చినా కంట్రోల్ రూంకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎర్రగుంట చెరువు అలుగు పారి క్రింది ప్రాంతాలకు నీరు అధికంగా వస్తుండడంతో గోల్ మజీద్ ప్రాంతంలో ఉన్న లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లు జలమయం అయ్యింది.మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ కౌన్సిలర్స్ జలీల్, వేదప్రత్,పాష,నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్ తది తరులతో కలిసి పరిశీలించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ఆర్డీవో నవీన్,కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్ధారం సుధాకర్ రెడ్డి, బెజ్జుగం రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే మెఘా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వారు పురపాలక కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థినులు మంచిగా చదువుకొని ప్రయోజకులు కావాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, నాయకులు సురేందర్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రంజిత్ కుమార్, యుగంధర్ రెడ్డి, రాములు, సత్య రెడ్డి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు పాటించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షంలో తడిచిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని, తడి చేతులతో మోటర్లు, స్టార్టర్లను ముట్టుకోరాదని, విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్లను పట్టుకోరాదని, విద్యుత్ లైనుకు చెట్టుకొమ్మలు తలిగితే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోరాదని, ఇంటి బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులను తడిచేతులతో ముట్టుకోవదని చిన్నపిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలని, ఉతికిన బట్టలను ఇనుప తీగలపై వేయవద్దన్నారు. ఇండ్లలో వాడే హీటర్ ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లను ముట్టుకోవాలని, ఉరుములతో మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ టీవీ కనెక్షన్ను తీసివేయాలన్నారు.


ఎడతెరిపిలేదు..

• ఉప్పొంగుతున్న వాగులు, వంకలు • నిండుకుండల్లా జలాశయాలు
• తెరుచుకున్న సరళాసాగర్ సైఫన్లు • రామన్‌పాడ్ ప్రాజెక్టు 11గేట్లు ఎత్తివేత
• రంగసముద్రం గేట్లు ఎత్తిన ఎంపీ, ఎమ్మెల్యే
• నీట మునిగిన పంట పొలాలు
• నిలిచిన రాకపోకలు, వాహనాల దారిమళ్లింపు
• పర్యవేక్షిస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వనపర్తి జిల్లాలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో రిజర్వాయర్లు, ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరడంతో నిండుకుండలను తలపిస్తున్నాయి. ముందు జాగ్రతగా అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగెవకు వదులుతున్నారు. ఆసియాలోనే రెండోదైన సరళా సాగర్ సైఫన్లు తెరుచుకున్నాయి. వరదనీటితో పంటలు నీటమునిగాయి. అనేక రహ దారులపై నీరు పారుతుండడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. కొన్ని రూట్లలో అధికారులు వాహనాలను దారి మళ్లించారు. అనేక గ్రామాల్లో పాత ఇండ్లు కూలాయి. ఎడతెరిపిలేని వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.



సరళా సాగర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్



రామన్‌పాడ్ ప్రాజెక్టు గేట్లు తెరవడంతో దిగువకు ఉరకలేస్తున్న వరద

ప్రజలకు అందుబాటులో ఉండాలి

• జిల్లా అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఇతర జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వల్ల చేపట్టిన సహాయ, పునరావాస కార్యక్రమాలపై ఆదివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ డా.జితేందర్‌తో కలిసి సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న సహాయ, భద్రతా చర్యల గురించి వారు మంత్రికి వివరించారు. అనంతరం వనపర్తి జిల్లాలో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకుని, తీసుకోవలసిన చర్యలు, చేపట్టవలసిన సహా య, పునరావాస కార్యక్రమాల ఏర్పాట్లపై ఎస్పీ గిరిధర్ జిల్లా పోలీసు, ఇతర అధికారులకు పలు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన చోట్ల ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, రోడ్ల మీద తెరిచి ఉంచిన మ్యాన్ హెూల్స్ పక్కన సూచిక బోర్డులు పెట్టాలని సూచించారు. వర్షం పడే సమయంలో, అవసరం అయితేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని, వీలైనంత వరకు, కార్ల వంటి వాహనాల ఉపయోగానికి దూరంగా ఉం డాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, యం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, జెడ్పి సీఈవో యాదయ్య, డీఆర్డీఓ పీడీ ఉమాదేవి, ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ రావు, పంచాయతీ రాజ్ ఈఈ మల్లయ్య పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంగా ఏర్పాటుకు కృషి

• రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి



సరళా సాగర్‌ను పరిశీలిస్తున్న చిన్నారెడ్డి

నవతెలంగాణ-మదనాపురం

సరళాసాగర్ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సరళాసాగర్‌ప్రాజెక్టును సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం అప్పటి కాంగ్రెస్ హయాంలో ఈ ప్రాజెక్టును నిర్మించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధితో పాటు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు

వనపర్తి రూరల్ : ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి అధికారులకు సూచించారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆరో వార్డులో పీర్లగుట్ట, మబ్బు గుట్ట నుండి వర్షపు నీరు ఇండ్లలోకి వస్తున్నాయని వర్షపునీరు రాకుం డా శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పింజరి బీబీ ఇంటి నుంచి హిందూ స్మశాన వాటిక మబ్బుగుంట వరకు వరద నీటిని తాళ్లచెరువులోకి మళ్లించాలని దాని కొరకు పెద్ద డ్రైనేజీని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావు, తాసీల్దార్ షేక్ చాంద్‌పాషా, ఆర్ఐ మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేంద్రప్రసాద్‌యాదవ్, కోట్లరవి, రాగి వేణు, ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, రాములుయాదవ్, కారుపాకల వెంకట్‌రాములు యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, దాసరాజు భాస్కర్, సహదేవుడు, మహేశ్వర్ రెడ్డి, గడ్డం వినోద్ ,వెంకటేష్, తదితరులు ఉన్నారు.

వర్షాభావ పరిస్థితుల పరిశీలన

నవతెలంగాణ-వనపర్తి

జిల్లాలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వనపర్తి జిల్లా పరిధిలో వర్షా బావ పరిస్థితులను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి ఆదివారం పరిశీలించారు. ఎమ్మెల్యే జిల్లా కేంద్రంలోని తాళ్లచెరువును, మర్రికుంటను పరిశీలించారు. అలాగే జిల్లా కేంద్రం సమీపంలోని అంకూరు గ్రామంలో ప్రవహిస్తున్న వాగును కలెక్టర్ ఆదర్శ సురభి పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వనపర్తి పట్ట ణంలోని, లోతట్టు ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సా రించారు. ఈ సందర్భంగా నాగరాల వద్ద సమస్యల పరిష్కారానికి చేపట్టిన పనులను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. కాలువల వెంట వచ్చిన చెత్తాచెదారాన్ని, చెట్లను మిషన్లతో తొలగిస్తూ వరద నీరు ఎక్కడ ఆగకుండా వెళ్లేలా చర్యలు చేపటాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు సహాక చర్యలు చేపట్టేలా ఉండాలని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ కు ఎమ్మెల్యే సూచించారు. వనపర్తి మండలం అంకూరు గ్రామ సమీపంలో వాగు నీరు రోడ్డుపై ప్రవహిస్తున్న తీరును వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ షేక్ చాంద్‌భాష, వనపర్తి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, కలెక్టర్ సిసి శ్రీకాంత్, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి తదితరులు ఉన్నారు.

తాళ్ల చెరువులో బీఆర్ఎస్ నాయకుల పూజలు

నవతెలంగాణ -వనపర్తి

వర్షాలతో తాళ్ల చెరువు నిండడంతో ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ చెరువులో జలాలకు ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ రెండు నెలలుగా కృష్ణా, తుంగభద్ర నదులు పొంగి పొర్లి నీళు వృధాగా పోతున్నా ఆ నీటిని కాలువల ద్వారా చెరువులు నింపడంలో కాంగ్రెస్ పాలకులు శ్రద్ధ వహించలేదన్నారు. పాలకుల నిర్లక్ష్యాన్ని కళ్ళారా చూసిన వరుణ దేవుడు కరుణించి ఈరోజు విస్తారంగా వర్షాలు కురిపిస్తున్నాడని అందుకే చెరువులు నిండుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ బండారు కృష్ణ, జోహెబ్ హుస్సేన్, రాము, శివ, ఇంతియాజ్, తోటశ్రీను, వడ్డే మురళీ తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న సైఫన్లు

నవతెలంగాణ - మదనాపురం

మండలంలోని సరళాసాగర్‌కు ఎగువ ప్రాంతం నుంచి వరదనీరు భారీగా వచ్చి చేరడంతో ఆదివారం 7 ఉడ్స్, 2 మెయిన్ ప్రైమరీ సైఫన్లు మానవ ప్రమే యం లేకుండా తెరుచుకున్నాయి. ఒకవైపు కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్రం ద్వారా వచ్చే నీళ్లు, సరళాసాగర్ నీరు రామన్‌పాడ్ జలాశ యానికి పోటెత్తడంతో నిండు కుండలా మారింది. దీంతో ప్రాజెక్ట్‌లోని 11 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలినట్లు ప్రాజెక్టు ఏఈ రనీల్‌రెడ్డి తెలిపారు. సరళ సాగర్ ప్రాజెక్ట్ వద్ద తహసీల్దార్ అబ్రహాం లింకన్ ఉదయం నుండి అక్కడే ఉండి పోలీసుల సహాయంతో భద్రత ఏర్పాట్లు, సహాయక చర్యలు చేపట్టారు. అదేవిదంగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వేయడంతో మండలంలోని దుప్పల్లి ఊక చెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.



ఆత్మకూరు మండలం రేచింతల వద్ద



తెరుచుకున్న సరళాసాగర్ సైఫన్లు



మారేపల్లి వద్ద ప్రవహిస్తున్న వాగు



పెబ్బేరు మండలం శంకరంపల్లి వద్ద..



ఆత్మకూరు బాట ఆంజనేయస్వామి వద్ద కూలిన భవనం



మూలమల్ల గ్రామంలో కూలిన ఇల్లు



ఆత్మకూరులో వాహనాలను దారిమళ్లిస్తున్న పోలీసులు



దంతనూరు వద్ద..

రాకపోకలు బంద్..

మదనాపురం నుంచి కొత్తపల్లి వైపు వెళ్లే దారిలో ఉన్న మారెడిపల్లి వాగుపై నీటి ఉధృతి అధికం కావడంతో అధికారులు ప్రధాన రహదారిని మూసివేశారు. దీంతో కొత్తకోట, వనపర్తి, ఆత్మకూర్, రాయచూర్ వైపు వెళ్లే వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దంతనూర్, శంకరమ్మ పేట గ్రామ మధ్యలో ఉన్న ఊకచెట్టు వాగుకు కానాయపల్లి శంకర సముద్రం నుంచి వరద వస్తుండడంతో ఆరహదారిపై రాక పోకలు నిలిచి పోయినట్లు స్థానికులు తెలిపారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

ప్రజా రవాణకు ఆటంకం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. చిన్న వాహనాలను మదనాపురం, రామన్‌పాడ్ ప్రాజెక్ట్ మీదుగా ఆత్మకూర్ చేరేందుకు అధికారులు దారిని మళ్లించారు.

సందర్శకులను రానివ్వొద్దు

ప్రాజెక్టుల వద్దకు సందర్శకులను రానివ్వవద్దని అడిషనల్ కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన సరళాసాగర్ ప్రాజెక్టును సందర్శించి అక్కడ అధికారుల చేపట్టిన చర్యలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టువద్ద సెల్ఫీలు దిగకుండా చూడాలన్నారు. వాగులు, చెరువుల వద్ద వాహనదారులు దాటకుండా చూడలన్నారు. శిథిలావస్థ ఇండ్లలో ప్రజలు ఉండకుండా, ప్రమాదాలు జరిగితే వెంటనే స్పందించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ అబ్రహాం లింకన్, ఎంపీడిఓ ప్రసన్న కుమారి, ఆర్ఐ రాజేశ్వరి, సిబ్బంది సుమంత్, ఆనంద్, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

ఆనందంగా ఉంది: ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర నియోజకవర్గంలోని ప్రధాన ప్రాజెక్టులు సరళాసాగర్, కోయిల్ సాగర్ నిండటం ఎంతో ఆనందంగా ఉం దని ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సరళసాగర్ ప్రాజెక్టును సందర్శించి స్థానిక నాయకులతో కలిసి జలాలకు పూజలు చేశరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వర్షాలు సమృద్ధిగా కురవడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలలో వాగులు, చెరువులు సైతం నీటితో కళకళలాడుతున్నాయన్నారు. రైతులు తాము పండించే పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్, జేఈ రనీల్ రెడ్డి, ఎస్సై మంజునాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్, మాజీ ఎంపిటిసి శరత్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, దంతనూర్ గ్రామ అధ్యక్షులు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రాకపోకలు

పెబ్బేరు: మండలంలో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. వెంకటాపూర్, సేరుపల్లె సమీపంలో నిర్మాణంలో ఉన్న వంతెనలు దగ్గర వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తునడంతో పెబ్బేరు కొల్లాపూర్ రహదారి పై రాకపోకలు నిలిచిపోయాయి. శ్రీరంగాపురం రంగస ముద్రం రిజర్వాయర్ గేట్లు ఎత్తడంతో దిగువకు వర్షపు నీరు భారీగా ప్రవహిస్తుండడంతో దిగువ ప్రాంతంలో రైతులు సాగు చేసిన వరి పంటలు నీట మునిగాయి. పెబ్బేరు మహబూపాల్ సముద్రం చెరువు నిండి పెద్దపంపు వాగు పారడంతో వరి పంటల్లోకి నీరు చేరాయి.

బాధితురాలికి ఎమ్మెల్యే సాయం

పెబ్బేరు పట్టణంలోని ఒకటో వార్డు అంబేద్కర్ నగర్ కాల నీకి చెందిన దేవమ్మ ఇల్లు వర్షానికి కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి కూలిని ఇంటిని పరిశీలించి బాధితురాలికి ఆర్థిక సాయం అందజేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో సుమారు 15లు దెబ్బ తిన్నాయని వారందరూ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో తాత్కాలికంగా నివాసం ఉండేలా చూడాలని మున్సి పల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలన్నారు.

రంగసముద్రం గేట్లు ఎత్తివేత

శ్రీరంగాపురం పరిధిలో గల రంగసముద్రం రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడంతో దిగివన ఉన్న గ్రామాలకు ప్రమాదం పొంచి ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఆదివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఎమ్మెల్యే తుడి మెఘారెడ్డి రిజర్వాయర్‌ను పరిశీలించి గేట్లు ఎత్తి నీటిని వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరంగాపురం రంగసముద్రం రిజర్వాయర్ దిగువ ప్రాం తాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి ఎటువంటి సహాయసహకారాలు కావాలన్నా, అధికారులకు తెలియజేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన రాకపోకలు

ఆత్మకూర్: మండలంలో వర్షాలతో అనేక గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని నెలివిడి వద్ద ఊక చెట్టు వాగు పొంగిపొర్లుతుండడంతో ఆత్మకూరు నుంచి జిల్లా కేంద్రం వనపర్తికి రాక పోకలు నిలిచి పోయాయి. దీంతో ఆత్మకూరు నుంచి వనపర్తి వనపర్తి వైపు వెళ్లే వాహనాలను రామన్‌పాడ్ డ్యాం మీదుగా మదనాపురం, కొత్తకోట మీదుగా వెళ్లేలా అధికారులు ఆత్మకూరు పట్టణంలో పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని మూలమల, నందిమల్ల, జూరాల ప్రాజెక్టుకువెళ్లే దారిలో మూలమల్ల గ్రామం సమీపంలో చిన్నకతాల్ చెరువు నీరు ప్రవహిస్తుండడంతో అధికారులు ముళ్ల కంచెవేసి రాకపోకలను నలిపి వేశారు. రేచింతల గ్రామం నుంచి పెబ్బేరుకు వెళ్లే రహదారిలోని బ్రిడ్జిపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండడంతో అధికారులు రహదారిపై రాకపోకలు నిలిపి వేశారు. కొత్తకోట, పెబ్బేరు వెళ్లే వారు వీరరాఘపురం గ్రామంవద్ద గల బ్రిడ్జిపై నుంచి వెళ్లవచ్చని తాసీల్దార్ రాజు, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి, ఎస్సై నరేందర్ తెలిపారు. ముసురు వర్షాలతో ఆత్మకూరు పట్టణ శివారులోని బాట ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తుల కోసం నిర్మించిన వసతిభవనం శనివారం రాత్రి కూలిపోయింది. కాగా అక్కడ ఎవరూ లేక పోవడతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. అమరచింత మండలంలోని చంద్రగడ్ గ్రామంలో పశుల వెంకటమ్మకు చెందిన ఇల్లు కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న వెంకటమ్మ ఆమె కూతురు అప్రమత్తమై బయటకు రావడంతో ప్రాణా నష్టం జరగలేదు. అలాగే పంట పోలాల్లోకి భారీగా నీరు చేరడంతో పంట నష్టం వాటిళ్లినట్లు రైతులు వాపోయారు. వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలని మండల రెవెన్యూ, పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

రాకపోకలకు అంతరాయం

వీపనగండ్ల: మండల పరిధిలోని గోపాల్ దిన్నె రిజర్వాయర్ అలుగు పారడంతో గోపాల్ దిన్నె, గోవర్ధనగిరి, వీపనగండ్ల గ్రామాలకు రాకపోకల్లో అంతరాయం ఏర్ప డింది. తాసీల్దార్ వరలక్ష్మి గోపాల్‌దిన్నె రిజర్వాయర్ అలుగును పరిశీలించి రోడ్డుపై కంప వేయించి రాక పోకలను నిలిపి వేశారు. సంగినేనిపల్లి గ్రామంలో తూముకుంట చెరువు అలుగు పారడంతో తూముకుంట, వీపనగండ్ల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బొల్లారం గ్రామంలోని ఉర చెరువు నిండుకుండాల మారడంతో కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పుల్గంచర్ల గ్రామంలోని ప్రధాన రోడ్డు పక్కన ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కల్వరాల గ్రామంలో పాత మిద్దెలు కూలిపోయాయి. కల్వరాల గ్రామంలోని మర్రి చెట్టు వద్ద భీమా కాలువ తెగి పంట పొలాల్లోకి నీరు చేరింది. వీపనగండ్ల అమ్మాయిపల్లి మధ్యలో ఉన్న భీమా కాలువ పొంగిపొర్లడంతో ఆయా గ్రామాల్లోని చెరువులు అలుగు పారడంతో లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి నీరు చేరడంతో కోతకు గురై తీవ్రంగా నష్ట పోతున్నామని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

తెగిన కేఎల్‌ఐ, భీమా కాలువ

పాన్‌గల్: మండలంలో కురిసిన భారీ వర్షానికి చెరువులు, కేఎల్‌ఐ, భీమా కాలువలు తెగిపోవడంతో సుమారు 500 ఎకరాలకు పైగా వరి పంట నష్టం జరిగినట్లు అధికారుల అంచనా వేస్తున్నారు. రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి, కేతేపల్లి, గ్రామాలు చెరువులు తెగి వాగులు ఉధృతంగా ప్రవహి స్తుండడంతో ఆయా గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి. అంతేకాకుండా మండలంలో సుమా రు పది గ్రామాల్లో వరి పంట నీట మునిగిందని, ఎకరాకు రూ. 40 వేల చొప్పున పెట్టుబడ నష్టపోయామని దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలన్నారు. అదేవిధంగా తెగిపోయిన చెరువులు, భీమా, కేఎల్‌ఐ కాలువలను మరమ్మతు చేయాలని రైతు సంఘం నాయకులు జములయ్య, బాబు నాయక్, సాయిలు భీమయ్య ప్రభుత్వాన్ని కోరారు.



పాన్‌గల్ మండలం రాయినిపల్లి వద్ద



పెబ్బేరులో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



పాన్‌గల్‌లో నీట మునిగిన వరిపంట



మదనాపూర్ మండలంలో నీట మునిగిన వరిపంట



వీపనగండ్ల మండలం గోపల్‌దిన్నె అలుగువద్ద ..



కల్వరాలలో కూలిన ఇల్లు



పెబ్బేరులో ..

నేటి ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి: జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తు న్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యా సంస్థలకుసెలవు

వనపర్తి రూరల్ : ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున సోమవారం పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు డీఈవో గోవిందరాజులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలు సెలవు పాటించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

క్రిటికల్ కేర్ సెంటర్ పనుల పరిశీలన

నవతెలంగాణ-వనపర్తి

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మాణాలు చేపట్టిన క్రిటికల్ కేర్ యూనిట్ కేంద్ర నిర్మాణా లను ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి పరిశీలించారు. వరదకు అడ్డంగా చేపట్టిన నిర్మాణాలు వాగు లెవల్ కంటే కిందకి ఉండడంతో వర్షపు నీరు పూర్తిగా క్రిటికల్ కేర్ సెంటర్లోకి వస్తుందని వర్షపు నీరు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా రోగులకు రక్త పరీక్షలు చేసేందుకు అధునాతనంగా ఏర్పాటుచేసిన టీ హబ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. టీ హబ్‌లో మొత్తం 14 మంది సిబ్బంది ఉండాల్సి ఉండగా ఏ ఒక్కరు కూడా లేకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరు పేదలు ఆరోగ్య సమస్యల కోసం పరీక్షలు చేయించుకునే ముఖ్య మైన హబ్‌లోనే విధి నిర్వహణలోపం ఉందని వీరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు.

కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- వనపర్తి

ఇంకా రెండు రోజులు వర్షాలు రాడున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నైపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు సూచించారు. ఇప్పటికే నియోజవర్గంలో తిరుగుతూ ఎమ్మెల్యే మేఘ రెడ్డి అన్ని డిపార్ట్మెంట్లకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

3
నవతెలంగాణ
నాగర్‌కర్నూల్
సోమవారం | సెప్టెంబర్ 02, 2024 | www.navatelangana.com

శ్రీశైలం యాత్రికులు సహకరించాలి : ఎస్ఐ

- శ్రీశైలం వెళ్లే వాహనాలు కొత్త గేటు వద్ద నిలిపివేత



నవతెలంగాణ-వెల్దండ
శ్రీశైలం యాత్రకు వెళ్లే వాహనదారులు, యాత్రికులు యాత్రను వాయిదా వేసుకొని పోలీసులకి సహకరించాలని వెల్దండ ఎస్సై కురుమూర్తి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం ఘాట్ రోడ్డు మార్గంలో విరిగిపడుతున్న కొండ చరియల కారణంగా జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు శ్రీశైలం వెళ్లే వాహనదారులను కొత్త గేటు వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలు నిలిపి వేస్తున్నట్లు ఆదివారం ఎస్సై తెలిపారు. శ్రీశైలం రోడ్డు మార్గంలో పలు వాగులు, వంకలు పొంగిపొర్లుతుండడం, ఘాట్ రోడ్డులో ప్రమాదకరంగా కొండ చరియలు విరిగిపడడం వల్ల రోడ్డు మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. అందువల్లనే శ్రీశైలం యాత్రికులు యాత్రను వాయిదా వేసుకుని సహకరించాలని కోరారు. ప్రస్తుతానికి శ్రీశైలం యాత్రను వాయిదా వేసుకుని కొద్దిరోజుల తర్వాత యాత్రకు బయలుదేరే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాత్ర వాయిదా వేసుకుని వర్షాలలో ఇండ్ల వద్ద కుటుంబ సభ్యులతో గడపాలని సూచించారు. చెక్ పోస్టులో ఏఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ శంకర్ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అతిథి అధ్యాపకుల నియామకానికి ఆహ్వానం

నవతెలంగాణ-కందనూలు
శ్రీ వెంకటేశ్వరా ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్(స్వయంప్రతిపత్తి), పాలెం, కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు తెలిపారు. ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టుల్లో బోధించేందుకు ఆసక్తి కలిగిన అతిథి అధ్యాపకులు పీజీలో 55శాతం మార్కులతో పాటు నెట్/ సెట్/ పీహెచ్‌డీ అర్హత కలిగిన వారు సెప్టెంబర్ 4న మధ్యాహ్నం 3గంటల వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవలన్నారు.

టార్గెట్ బాల్ పోటీలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



నవతెలంగాణ-అచ్చంపేట
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు రోజులు జరిగిన సౌత్ జోన్ టార్గెట్ బాల్ క్రీడా పోటీలో తెలంగాణ రాష్ట్రం జట్టు తృతీయ స్థానం కైవసం చేసుకుందని జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయక్ తెలిపారు. ఆ జట్టులో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉదయ్ కిరణ్ అమ్రాబాద్ మండలం బీకే లక్ష్మాపురం తాండ, దేవ్‌సింగ్ అచ్చంపేట మండలం బక్క లింగయ్యపల్లి, గాంధీ ఉప్పునుంతల మండలం దేవదారి కుంట, శివ కల్వకుర్తి, ప్రకాష్ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారని వెల్లడించారు.

ఎన్నికల్లో బీసీలకు 40శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

- బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు రాజేందర్



నవతెలంగాణ -కల్వకుర్తి
స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 40శాతం సీట్లు కేటాయించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ఆదివారం జరిగిన ముఖ్య నాయకుల సమాజంలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. బిసి డిక్లరేషన్ లో రూపొందించిన అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు గడిచినప్పటికీ బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆయన మండిపడ్డారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన 42% రిజర్వేషన్లు కేటాయించాల్సి ఉందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచితే కొత్తగా 24 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవుతారని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత తీసుకొని బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు గైడెన్స్ పేరుతో ఎన్నికలకు వెళితే బీసీలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. కొన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇస్తూ బీసీలకు మాత్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చి న కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం జరగడానికి ఎమ్మెల్యేలు ఎంపీలు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ నాయకులు రమేష్ చారి, సదానందం గౌడు, గంగాధర్ చారి, సైదులు యాదవ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికునికి విముక్తి కల్పించండి

నవతెలంగాణ-అచ్చంపేట
అమ్రాబాద్ మండల పరిధిలోని బికే తిర్మాలపూర్ గ్రామానికి చెందిన హన్మంతు దగ్గర పశువుల కాపరిగా జీతము ఉంటున్న చెంచు బాలుడు(10) విముక్తి కల్పించాలని. కొనేర్ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. శ్రీశైలం వెళ్లే దారిలో వటవర్లపల్లి ఉరుముల బండ అటవీ ప్రాంతంలో పశువుల కాపరిగా ఉంటున్నాడన్నారు. అధికారులు బాలుని తీసుకొచ్చి విద్యను అందించేలా కృషి చేయాలని కోరారు.



వాగుపై బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి..



నవతెలంగాణ-వెల్దండ
మండల పరిధిలోని బైరాపూర్ గ్రామ సమీపంలోని కొట్టుకుపోయిన బ్రిడ్జ్ నిర్మించాలని గ్రామస్తులు ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గత రెండు సంవత్సరాల క్రితం వర్షాల కారణంగా కొట్టుకుపోయిన బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టి గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని వినదుగా పేర్కొన్నారు. తాత్కాలిక మరమత్తుతో బ్రిడ్జిపై రాకపోకలు సాగుతున్నాయని, ప్రమాద భరితంగా ప్రయాణం చేస్తూ పలువురు గాయాల పాలవుతున్నారని వినతిలో పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా తాత్కాలిక మరమత్తు చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం కూలిపోయే అవకాశం ఉందని వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి నరసింహ, నరసింహ, పెద్ద అంజయ్య,నల్ల పెద్ద జంగయ్య నల్ల చిన్న జంగయ్య, బుర్రె రామస్వామి, మెండే మల్లేష్, గోరటి సాయి తిరుమల, తలారి సాయి చైతన్య జోగు కృష్ణయ్య , కట్ల వెంకటయ్య తలారి కృష్ణయ్య తలారి చిన్నయ్య, సూగూరి గిరి ప్రసాద్,జోగు రవి ,మెండే జంగయ్య నూనె శ్రీశైలం మరియు నూనె విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి మిద్దె వాసులకు పునరావాస కేంద్రం



నవతెలంగాణ - బల్మూరు
మండల కేంద్రం బల్మూరు రైతు వేదిక భవనంలో వర్షాల కారణంగా బాధపడుతున్న వారికి పునరావస కేంద్రం ఏర్పాటు చేసినట్లు మండలస్థాయి విపత్తు నిర్వహణ టీం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బాణాల గ్రామానికి చెందిన నాగటి శంకర్, పెరుమల హుస్సేన్, తేలిక రాధా కుటుంబాలను ఆదివారం పునరావస కేంద్రానికి తీసుకొచ్చినట్లు తెలిపారు. వర్షాల కారణంగా మట్టి మిద్దెలలో నివాసం ఉంటున్న వార జాగ్రత్తలు పాటించాలని, ఇంటితో ప్రమాదం ఉందనిపిస్తే మండల కేంద్రంలోని పునరావస కేంద్రానికి రావాలని వారు రైతులకు, ప్రజలకు సూచించారు. బాణాల గ్రామంలో వర్షాల కారణంగా రెడ్ అలర్టు గ్రామ పంచాయతీ ద్వారా ప్రకటించామన్నారు. బాణాల గ్రామ సమీపాన పారుతున్న వాగులు, వంకలు పొంగుతున్నాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రెడ్ అలెర్ట్ ప్రకటించిన వాతావరణ శాఖ అధికారులు మరో 48గంటల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు తెలియజేస్తున్నట్లు తెలిపారు. పునరావస కేంద్రంలో మండల స్థాయి విపత్తు నిర్వహణ టీం సభ్యులు ఎంపీఓ, తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

అతి భారీ వర్షాలతో..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్
- సోమవారం విద్యాసంస్థలకు సెలవు



నవతెలంగాణ-కందనూలు
జిల్లాలో రాబోయే 48గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు జిల్లాలో మరో 48గంటలు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వీటివల్ల పెద్ద ఎత్తున వరదలు వచ్చే ప్రమాద ముందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోమవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.సోమవారం నిర్వహించే ప్రజావాణిని సైతం రద్దు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ మైంటైన్ చేయాలని, రోడ్లపై వరద నీటిని ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు, స్థానిక సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని, విద్యుత్ సరఫరా, తాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలన్నారు. అదేవిధంగా ప్రజలు ఎవరూ కూడా నదీ ప్రవాహ ప్రాంతాలు, చెరువులు, కుంటలు పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలన్నారు. ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలన్నారు. అత్యవసర పనులుంటే తప్ప ఎవరూ బయటకు రావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవసరం ఉన్నా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలని, ఎప్పటికప్పుడు సమాచారాన్ని కలక్టరేట్ కార్యాలయానికి పంపాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు వెంటనే స్పందించి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ప్రజలు కరెంటు స్తంభాలను ముట్టుకోకూడదని, కరెంటు లైన్‌ల కింద నిలబడడం, నడవడం చేయకూడదని తెలిపారు. మత్స్యకారులు కృష్ణా నదిలో, చెరువులు, కుంటల్లో చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. కలెక్టర్ ఆదివారం కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న నది నీటిని పరిశీలించి నాగర్‌కర్నూల్-కల్వకుర్తికి ప్రయాణించే కార్లు, బైకులను అనుమతించొద్దన్నారు. అదేవిధంగా తాడూరు మండలం సిర్సవాడ గ్రామానికి చెందిన ఆంజనేయులు, చిన్న మల్లయ్యలు దుందుభి నదిలో చిక్కుకుపోవడంతో వారిని సురక్షితంగా బయటికి తీసేందుకు ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. వారిని ధైర్యాన్నిచ్చేలా ఫోన్‌లో మాట్లాడారు. నది ప్రవాహ ప్రాంతానికి బైక్ మీద వెళ్లి సహాయక చర్యలను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

ఊరుకొండ : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పోలే ఇస్తారయ్య, గడ్డం పద్మ నివాసాలలో ఉన్న వర్షపు నీటిని పరిశీలించారు. ఇళ్ల మధ్య ప్రమాద భరితంగా ఉన్న జకిలోని బొంద నిండా నిండి పక్కనే ఉన్న ఇండ్లు నీట మునిగే ప్రమాదముందని కాలనీవాసులు మండల పరిషత్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాల కారణంగా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి ముందు ఉన్న వర్షపు నీటిని తొలగించేందుకు తన వంతుగా మొరం కొట్టిస్తానని వంగ సంతోష్‌రెడ్డి ముందుకు రావడంతో ఎంపీడీవో వంగ సంతోష్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మోతిలాల్ నాయక్, నాయకులు ఆరీఫ్, దయాకర్ , పోలే ఇస్తారయ్య గడ్డం పద్మ, గ్రామస్తులు ఉన్నారు.

కొల్లాపూర్ రూరల్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తాత్కాలిక నిర్మాణాలు లేదా పాడుబడ్డ భవనాలకు దూరంగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండి, వరద ప్రభావిత ప్రజలకు సహాయం చేయాలని తెలిపారు.

వర్షాల బాధితులను ఆదుకోవాలి

నవతెలంగాణ - బల్మూరు
గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మట్టిమదులలో నివసిస్తున్న వారు నిరాశ్రయులయ్యారని వారి ఆదుకోవాలని సీపీఐ(ఎం), కేవీపీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయా గ్రామాలలో నిరాశ్రయులైన వారి ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొండనాగుల గ్రామంలో గత రెండు రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నడంవల్ల దళితుల ఇండ్లు కూలిపోయింది. దళిత గాజుల లింగమ్మ కూలిపోయింది. అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని ఎవరు పట్టించుకునే పాపాన పోలేదన్నారు. అధికారులు స్పందించి వారి ఆదోకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి చింత భాస్కర్, లక్ష్మయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివకుమార్, చింత నాగయ్య మల్లేషు, బాలస్వామి పాల్గొన్నారు.



ఉప్పొంగుతున్న వాగులు, చెరువులు

- నేలకొరిగిన చెట్లు, కూలిన ఇండ్లు
- నీట మునిగిన పంటలు









నవతెలంగాణ-కొల్లాపూర్
అల్పపీడనం కారణంగా మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెట్లు నేలకొరిగి, ఇంట్లు కూలిపోయి, వాగులు, వంకలు, చెరువులు, కుంటలు ఉప్పొంగుతున్నాయి. ఆదివారం కొల్లాపూర్ మండల పరిధిలో ముక్కుడిగుండం పెద్ద వాగు, ఏనబెట్ల, చౌటబెట్ల వాగు, మరి కొన్ని వాగులు పొంగిపొర్లడంతో రాకపోకులకు ఇబ్బంది ఏర్పడ్డది. సింగోటం లక్ష్మీదేవమ్మ సమీపంలో చెట్టు విరిగి రోడ్డుపై పడడంతో వాహనదారులకు ఇబ్బందులు కలిగాయి. అధికారులు, నాయకులు కురుస్తున్న వర్షాలకు ప్రజలు పడావుబడ్డ మట్టిమిద్దెల్లో ఉండవద్దని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలో భారీ వర్షాల కారణంగా వరి, మొక్కజొన్న, మునగ తోటలు సుమారు వెయ్యి ఎకరాలకుపైగా నీట మునిందని అంచనా. కాబట్టి రైతులు ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

అచ్చంపేట : నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నిండుకుండలా కళకళలాడుతున్నాయి. కొన్ని చెరువులు అలుగులు పారుతున్నాయి. చంద్రవాగు, దుందుభినది ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అటవీ ప్రాంతంలో కురుస్తున్న తీవ్ర వర్షాలకు రుసుల్ చెరువు నుండి వరదనీరు చంద్రవాగులోకి ప్రవహిస్తుంది. వాగు ఉధృతంగా రావడంతో మండల పరిధిలోని చౌటపల్లి, బాణాల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బ్రాహ్మణపల్లిలోని చంద్రసాగర్ ప్రాజెక్ట్ అలుగు పారుతుంది. పలకపల్లి చెరువు గత 15ఏళ్ల క్రితం అలుగు పారింది. యువకులు స్వచ్ఛందంగా చెట్లను తొలగించారు. ఉమామహేశ్వరంలో కనీవినీ ఎరగని రీతిలో కొండపై నుంచి జలపాతాలు ఉధృతంగా కిందికి దూకుతున్నాయి. మామిళ్ళపల్లి లోన చిలకల వాగు ప్రవహిస్తుంది. పంట పొలాలు నీటిలో మునిగాయి. చౌటపల్లి రోడ్డులో గల సబ్‌స్టేషన్ లోకి వరద నీరు వచ్చి చేరింది.

కల్వకుర్తి టౌన్ : మండల పరిధిలోని అరగుపతి పేట సమీపంలో ఉన్న దుందుభి వాగు ఉప్పొంగింది. నిన్న మొన్నటి వరకు నీళ్లు లేక వేలవేల బోయిన దుందుభి వాగు నేడు నీటితో కలకలలాడుతుంది. దాదాపు కిలోమీటర్ వెడల్పులో వరదనీరుతో తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తుంది. కల్వకుర్తి, తెలకపల్లి ప్రధాన రహదారి దుందుభి వాగు మధ్యలో ఉండడంతో సీఐ నాగార్జున, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాగు పరిస్థితిని సమీక్షించారు.


ఉప్పునుంతల : ఉప్పునుంతల, వంగూర్ మండలాలకు చెందిన మొలగర, ఉల్పర వద్ద రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఉప్పునుంతలలోని పెద్ద చెరువు నిండి అలుగు పారుతుంది. పెద్దాపూర్ వద్ద గొల్లవాగు పరుగులు పెడుతూ కనువిందు చేస్తుంది. వెల్టూర్ చెరువు కింది పొలాల మీదుగా వరద ప్రవహిస్తుంది. వరద కారణంగా పంట నెలకు వరిగి నష్టం వాటిల్లింది.గ్రామాల్లో మూగ జీవాల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది.

బిజినేపల్లి : మండలంలోని పలు గ్రామాల కుంటలు, చెరువులు నిండుకుండలిగా మారి అలుగు పారుతున్నాయి. పాలెం, ఖానాపూర్, మంగనూర్, సాయినపల్లి, లట్టుపల్లి వివిధ గ్రామాల చెరువులు, కుంటలు నిండటంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా లట్టుపల్లి కేఎల్ఐ కాలువ తెగిపోవడంతో దాదాపుగా 300 ఎకరాల వరి పంట నీటిలో మునిగిపోయింది. అదేవిధంగా పాలెం, గుడ్ల నర్వ గ్రామంలో ముసురువానకు మట్టి మిద్దెలు కూలిపోయి ఇంటిని కోల్పోయి నిరాశ్రయులుగా మిగిలారని యజమానులు వాపోతున్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని మంచాల కట్ట, మాధవస్వామి నగర్ గ్రామాల వెళ్లే రహదారిలో ఉండే వాగు ఉగ్రరూప దాల్చింది. దీంతో పెంట్లవెల్లి నుంచి మంచాలకట్ట మాధవస్వామి నగర్ గ్రామాల రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి. అంతేకాకుండా పెంట్లవెల్లి నుండి పెద్దేరు వెళ్లే రహదారిలో చౌటచేరువు దగ్గర రవాణాకు అంతరాయం ఏర్పడింది. నీరు అధిక ప్రవాహంతో చెరువులోకి రావడం ద్వారా రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

తిమ్మాజిపేట : గత మూడు రోజులుగా మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడుతుంది. మండలంలో 9 ఇండ్లు కూలిపోగా, చేగుంట గ్రామ సమీపంలో రహదారిపై భారీ చెట్టు నేలకొరిగి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామస్తులు జేసీబీ సహాయంతో తీసివేశారు. ఆదివారం ఉదయం తహసీల్దార్ జేకే.మోహన్ ఇరిగేషన్ అధికారులతో కలిసి మండలంలో పర్యటించారు. మండల కేంద్రంతో పాటు ఎదిరేపల్లి, చేగుంట, గోరిట, ఆవంచ, నేరేళ్లపల్లి గ్రామాలలో ఉన్న చెరువులను పరిశీలించారు. నేరాలపల్లిలో చెరువు నిండి తెగిపోయే ప్రమాదం ఉందని గమనించి జేసీబీ సహాయంతో అలుగు దగ్గర క్లియర్ చేయించారు.





శ్రీశైలం ఘాట్ రోడ్‌లో ప్రమాద పరిస్థితులు



నవతెలంగాణ-అచ్చంపేట
భారీ వర్షాల కారణంగా అమ్రాబాద్ మండలం మున్నూరు నుండి శ్రీశైలం వరకు ఘాట్ రోడ్డులో కొండ చరియలు కూలే ప్రమాదకర పరిస్థి తులు ఉన్నాయి. ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు తగ్గే వరకు శ్రీశైలం పర్యటనలను వాయి దా వేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా ఉమామహేశ్వరంలో కొండపై నుంచి జలపాతాలు ఉధృతంగా వస్తున్నాయి. భక్తులు రాకూడదని సూచించారు. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మండల పరిధిలోని ఉండే వాగులు వంకలన్నీ అధిక ప్రవాహంతో ప్రవహిస్తున్నాయి. అచ్చంపేట పోలీసులు పలు సూచనలు చేస్తున్నారు. గ్రామాలలో ఎవరైనా మట్టి మిద్దెలు, కూలిపోయే స్థితిలో ఉన్న ఇంట్లో నుండి బయటకు వచ్చి మీ చుట్టాల దగ్గర తలదాచుకోగలరు. కరెంట్ స్తంభాల వద్ద ముట్టుకోవద్దని సూచించారు. వాహనాలు నడిపే వాహన చోదకులు నడిచి వెళ్లేవారు ఎటువంటి పరిస్థితుల్లో కూడా వాగులు, కాలువలు దాటే సాహసం చేయవద్దన్నారు.

ముసురువానకు కూలిన ఇల్లు



నవతెలంగాణ-బిజినేపల్లి
మండలంలోని గుడ్లనర్వ గ్రామానికి చెందిన మాస్టి అలివేల ఇల్లు గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇంటి గోడలు నాని కూలింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు బాధితురాలు తెలిపారు. ఆమె ఉన్న ఇల్లు పడిపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియని స్థితి ఏర్పడింది. ఆమెకు భర్త లేకపోవడంతో తన కొడుకును కాపాడుకుంటూ జీవనం సాగిస్తుంది.ప్రభుత్వం తన దీనావస్థ స్థితిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పియాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పశువుల కాపరులను రక్షించిన అధికారులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి
పశువులను మేపడానికి వెళ్లి వాగుమధ్యలో చిక్కుకున్న పశువుల కాపరులను స్థానిక తహసిల్దార్ ఎండీ.యూసుఫ్ అలీ, సిబ్బంది, స్థానిక ఎస్సై సతీష్ పోలీసు బృందం పుట్టిలో వెళ్లి రక్షించిన సంఘటన పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లిలో చోటుచేసుకుంది. తహసీల్దార్, ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చెన్నపరావుపల్లి గ్రామానికి చెందిన రామస్వామి, భార్య రేణుక, కుమారుడు రామకృష్ణ శనివారం పశువులను తీసుకొని మేపడానికి వెళ్లారని గ్రామ శివారులోని పెద్ద వాగు ఉధృతం కావడంతో వారు వాగు మధ్యలో చిక్కుకున్నారని తెలిపారు. ఆదివారం అదే గ్రామానికి చెందిన పక్క వ్యవసాయ పొలానికి చెందినవారు అక్కడికి వెళ్ళగా రక్షించండి.. రక్షించండని కేకలు వినపడడంతో వారు పశువుల కాపరుల కుటుంబం గురించి వారు స్థానిక తహసీల్దార్, ఎస్సైకి సమాచారం ఇవ్వగా వెంటనే సంఘటన స్థలానికి సిబ్బందితో వెళ్లి పరిస్థితులను గమనించి సోమశిల నుంచి పుట్టిని తెప్పించగా పుట్టిలో కానిస్టేబుళ్లు కళ్యాణ్, రాజు, రమేష్ వెళ్లి వారిని రక్షించి గ్రామానికి తీసు కోచ్చారని వారు తెలిపారు. ధైర్యసహసాలతో వెళ్లిన పోలీసులను తహసీల్దార్, ఎస్సై అభినందించారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక లక్ష్యం : టీజీఈజేఏసీ

- యూపీఎస్ పేరిట మరో మోసం
- పీఎఫ్ఆర్డీఏ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి
- కలెక్టరేట్ ఎదుట టీజీఈజేఏసీ నేతల నిరసన



నవతెలంగాణ-కందనూలు
ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సీపీఎస్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూపీఎస్ విధానం సీపీఎస్ స్థానంలో తీసుకొచ్చిన మరో మోసపూరిత విధానమేనని టీజీఈజేఏసీ నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఉపాధ్యాయ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పరిగణిస్తూ కలెక్టరేట్ ఎదుట నిరసన చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రసంగిస్తూ సెప్టెంబర్ 1, 2004 నుండి అమలులోకి వచ్చిన సీపీఎస్ విధానం వలన ఉపాధ్యాయ ఉద్యోగులకు పదవీ విరమణానంతరం సరైన పెన్షన్ లేకపోవడం వల్ల సామాజిక ఆర్థిక భద్రత కరువైందని వృద్ధాప్యంలో వారికి ఈ విధానం పెను శాపంగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా సీపీఎస్ ఉద్యోగి పదవీ విరమణ చేస్తే లేదా అకాల మరణం చెందితే పెన్షన్ రూ. 3వేల నుండి రూ. 6వేల లోపే ఉండటం దౌర్భాగ్యమన్నారు. పాత పెన్షన్‌ను పునరుద్దరిస్తామని, ఇటీవల వివిధ రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాయన్నారు. లోపభూయిష్టమైన పెన్షన్ విధానాలకు కారణమైన పీఎఫ్ఆర్డీఏ చట్టాన్నే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరణే ఏకైక లక్ష్యంగా రాబోయే రోజులలో టీజీఈజేఏసీ పక్షాన రాష్ట్ర, జాతీయస్థాయిలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి, టీజీఓ నాయకులు పి.సంజీవ్, టీజీఓ జిల్లా కోశాధికారి శర్ఫోద్దీన్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా. యం.శ్రీధర్ శర్మ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.శ్రీనివాస్ గౌడ్, సురేందర్ రెడ్డి, ఎస్‌టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళి, కె.శ్రీధర్ రావు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రామస్వామి, కె.లక్ష్మణ్, సీపీఎస్ఈయూ అధ్యక్షుడు బి.అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థలకు సెలవు

నవ తెలంగాణ - నారాయణపేట

ఎడతెరిపి లేకుండా జిల్లావ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు అన్ని విద్యా సంస్థల యజమాన్యాలు విద్యాసంస్థలను తెరవవద్దని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం ఆదేశాలను కాదని ఎవరైనా విద్యాసంస్థలను తెరిచినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి ప్రజావాణి రద్దు..

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రంగం యావత్తు క్షేత్రస్థాయిలో ఉండి వర్షం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు తీసుకుంటున్నందున సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాలులో నిర్వహించే ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి, సీఎస్
- వీసీ లో కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట :

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతా ధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా,అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవస రమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటి కప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేం తవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశి ంచారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదు ర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో అధికారులెవ్వరూ కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాం తాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేప ట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్, ఎస్పీ యోగేష్ గౌతమ్, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ప్రభాకర్, ఆర్ అండ్ బీ డీ. ఈ. రాములు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



ఎడతెరిపీ లేకుండా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల వలన జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అవసరమైన చోట ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికా రులకు సూచించారు. ప్రజలు, యువకులు, పిల్లలు సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండేవిధంగా జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100కి, కంట్రోల్ రూమ్ కి 8712670399 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. పోలీసులు చేపట్టే చర్యలకు ప్రజలు సహక రించాలని విజ్ఞప్తి చేశారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఉధృతంగా ప్రవహి స్తున్న నీరు రోడ్లపైన, వంతెనల పైన, అలుగు పారుతున్న తదితర ప్రాంతాల వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన దళిత బహుజన ఫ్రంట్ నేతలు



నవ తెలంగాణ - క్రిష్ణా

నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో యాదవేంద్ర స్వామి ఆలయంలో దళితుల పెళ్లి అడ్డుకొని పెళ్లిని చెయడానికి నిరాకరించిన పూజారి, ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో దళిత సంఘాల నేతలు హైదరాబాదులోని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఆదివారం కలిసి వినతి పత్రానీ అందజేశారు. నారాయణపేట జిల్లా కృష్ణ మం డలం ముడుమాల్ గ్రామంలోని యాదవేంద్ర స్వామి దేవాలయంలో అందరిలాగానే దళితుడైన ఓబులేష్ పెండ్లి చెసుకొవడానికి వెళ్ళగా ఆలయ పూజారి, కృష్ణ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి చక్రపాణి గుడిలో దళితుల పెండ్లి చేయడం కుదరదని నిరాకరించి గుడి తాళం వేసి వెళ్లపోయారని దళితుల పట్ల కుల వివక్ష, అంటరానితనం పాటించినట్లు ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌కు వివరించారు. ముడుమాల్ న్యాయ పోరాట కమిటి అధ్వర్యంలో జరుగుతున్న పోరాటాల పై వివరించారు. ఇందుకు స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య నారయణపేట డీఎస్పీ లింగయ్యకు ఫొన్ ద్వారా సంప్రదించి కుల వివక్ష పాటించిన పూజారి చక్రపాణిని తక్షణమే అరెస్టు చేయాలని అదేశించారని తెలిపారని పేర్కొన్నారు. డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పీ. శంకర్ మాట్లాడుతూ బాధితుడు ఒబులెష్ ఫిర్యాదు మేరకు.. కృష్ణ పోలీసులు నిందితుడైన చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారన్నారు. నిందితుడుని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించాలని కుల నిర్మూలనకు చర్యల తీసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాంసెప్ రాష్ట్ర అధ్యక్షుడు బట్టి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ స్థానిక ఆర్డీఓ మధుమోహన్‌తో కలిసి ఆదివారం వరద ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. మద్దూరు మండలంలోని దోరేపల్లి గ్రామ కాజ్‌వేను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొత్తపల్లి మండలంలోని ఎక్కామెడ్, లింగల్ చెడ్ గ్రామంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఆ గ్రామానికి చెందిన తల్లీ కూతుళ్ళ హరిజన హన్మమ్మ ,అంజిలమ్మల ఇంటి గోడ ఒకవైపు కూలడంతో ఆదివారం కూలిన ఇంటిని అదనపు కలెక్టర్, ఆర్డీఓ పరిశీలించారు. నారాయణపేట మరికల్ కాజ్‌వేలను వారు పరిశీలించారు. ఆక్రమణలకు గురైన కల్వర్టులను తొలగిం పజేసి కార్యాచరణ ప్రణాళికను కూడా తీసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రజలకు సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

అతలాకుతలం..!

- జిల్లాలో.. భారీ వర్షం
- నిలిచిన రాకపోకలు
- విరిగిన చెట్లు, కూలిన ఇల్లు
- పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

నవ తెలంగాణ - ఊట్కూర్

గత మూడు రోజులుగా ఎడతెరిపీ లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గ్రామాలలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మండలంలో 74.6. మీ మీ శాతం వర్షపాతం నమోదయింది. కురిసిన వర్షానికి చెరువులు, కుంటలు చెక్ డ్యాములు నిండి పారుతున్నాయి. ఊట్కూర్ గ్రామ పెద్దచెరువు నిండి అలుగు పారుతోంది. దీంతో మక్తల్ నారాయణపేట ప్రధాన రహదారి పై ఉన్న బ్రిడ్జీపై నుంచి నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మల్లేపల్లి గ్రామ సమీపంలో ఉన్న కాల్వ దగ్గర వర్షం నీరు పారాటంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది కొత్తపల్లి గ్రామా నికి వెళ్లాలన్న మట్టి రోడ్డు మారడంతో వర్షపు నీరు నిల్వ ఉండి ద్విచక్ర వాహన దారులకు బాటసారులకు వాహనదారులకు రాకపోకలకు అంతరాయంగ మారింది. మండలంలోని చిన్నపొర్ల గ్రామానికి చెందిన గోపాల్ అంజి ఇల్లు ఆది వారం తెల్లవారుజామున 5 గంటలకు కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న రెండు 50 కేజీల సంచుల బియ్యం ఇంట్లో ఉన్న సమగ్రి టీవీ పాడైనట్లు పేర్కొన్నారు. చిన్న పొర్ల గ్రామం నుంచి పులిమామిడి గ్రామానికి వెళ్లే దారిలో ఇళ్లపై దగ్గర పెద్ద వృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. గ్రహించిన గ్రామ స్తులు వాటిని తొలగించారు. కురుస్తున్న వర్షానికి పాత ఇంటలు ఎవరు నివాసం ఉండవద్దని అలుగు పారుతున్న చెరువులు కుంటలు వద్ద ప్రజలు ఎవరు వెళ్ళరాదని రెవెన్యూ పంచాయతీ శాఖ పోలీసు సూచిస్తున్నారు.

ఇబ్బందుల్లో చిరు వ్యాపారులు..

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్ల పక్కన కూర్చొని కూర గాయలు తోపుల బండ్ల పై కూరగాయలు పండ్లు తదితర చిరు వ్యాపారస్తులు చేసుకునేవారికి ఇబ్బందికరంగా మారింది. వ్యాపారం లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. అత్యవసర పరిస్థితుల్లోనే ప్రజలు బయటికి వెళ్తున్నారు.

వర్షానికి కూలిన మట్టి ఇండ్లు..

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలోని గ్రామాలలో మట్టి పాత ఇల్లు కూలిపోతున్నాయి మండల కేంద్రమైన ఊట్కూర్ లోని హనుమాన్ మందిర్ వాడలో మేస్త్రి లక్ష్మణ్ మట్టి ఇల్లు కూలిపోయింది. ఇంట్లో ఉన్న వంట వ్యవసాయ సామాగ్రి మట్టిపాలయిందని మేస్త్రి లక్ష్మణ్ పేర్కొన్నారు . ఊట్కూర్ లోని మో గ్దుం పూర్ చౌరస్తాలో నివాసముంటున్న మహ్మద్ రఫీ (చాంది)మట్టి ఇల్లు కూలిపోయిందని బాధితులు పేర్కొన్నారు. చిన్న పొర్ల గ్రామానికి చెందిన అంజి మట్టి ఇల్లు వర్షానికి కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న టీవీ రెండు బియ్యం ప్యాకెట్లు పాడైపోయాయి . మండలంలోని బిజ్వార్ గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి మట్టి మిద్దె కూలిపోయింది. ఇలాగే మరికొన్ని రోజులు వర్షం కురిస్తే మరిన్ని పాత ఇల్లు కూలిపోయే అవకాశం లేకపోలేదని మండలప్రజలు చర్చించుకుంటున్నారు. కూలిన ఇండ్ల లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కూలిన ఇంటిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

కురుస్తున్న వర్షానికి ఆదివారం మండల కేంద్రమైన ఊట్కూ ర్ లోని హనుమాన్ మందిర్ ప్రాంతం లోని మేస్త్రి లక్ష్మణ్ మట్టిల్లు కూలిపోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు ఇంటిని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వర్షం కు పడిపోయిన ఇండ్లను పరిశీలించటం జరుగుతుందన్నారు. కురుస్తున్న వర్షానికి పాత ఇంట్లో నివాసం ఉండరాదని గ్రామంలోని ప్రభుత్వ భవనాల్లో గ్రామ పంచాయతీ భవనం రైతు వేదిక భవనాల లో నివాసం ఉండాలని ప్రజలకు సూచించారు

నవతెలంగాణ - నర్వ

జిల్లాలో వాన దంచికొట్టింది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వాన శనివారం,ఆదివారమంత ఎడతెరిపి లేకుండా కురిసింది. నర్వ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లోని చెరువులు కుంటలు మత్తడి దూకాయి. వాగులు ఒంపులు పొంగి పొరడంతో ప్రధాన రహదారులపై నీరు పారడంతో ఆయా గ్రామాలలో రాకపోకలు నిలిచిపోయాయి.

పొంగిపొర్లిన వాగులు, వంకలు....

వర్షానికి నర్వ మండలంలోని వాగులు,వంకలు పొంగిపొర్లాయి.నర్వ కొత్త పల్లి, జక్కన్న పల్లి గ్రామాలకు వెళ్ళే ప్రజలు కష్టంతో ఒకరినొకరి సహాయంతో వా గు దాటారు. మండలంలో అతి పెద్ద చెరువులు రాయికోడు, కల్వాల్, సిపూర్, యాంకి, లంకాల చెరువులు అలుగు పారాయి. రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

అలుగు పారుతున్న చెరువులు..

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద పోటెత్తడంతో చెరువులు, కుంటలకు జలకళ వచ్చింది.ఒకవైపు కల్వాల్, సిపూర్,రాజు పల్లి,లంకాల,యాంకి, రాయికోడు తదితర గ్రామాల్లో నిర్మించినటువంటి కుంటలు,చెక్‌డ్యాంలు నిండుకుండలా మారాయి. రాయికోడు గ్రామం బూచేరువు, కొత్తచెరువు లు అలుగుపారుతుండడంతో ప్రధాన రహదారిపై వెళ్లే వాహన ఛోదకులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. రెండు చెరువులు అలుగు కారడంతో రోడ్లపై ఉన్న మట్టిరోడ్డు కొట్టుకుపోయి రాయికోడు - కాట్రేవుపల్లి, సాయి కోడు - సిపూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని కొన్ని గ్రామాలలో అక్కడక్కడ శిథిలమైన మట్టి ఇళ్ల కూలిపోయాయి.

రాయికోడ్ వాగును పరిశీలించిన కార్యదర్శి..

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని రాయికోడు - కాట్రేవుపల్లి వాగుపై నిర్మించిన కల్వర్టు కు సమీపంలో మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో పంచాయతీ కార్యదర్శి మ్యాతరి రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు చెరువులు అలుగులు ఉధృతంగా పారుతున్న వాగులకు ఇరువైపులా గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి ముళ్లకంచెను వేసి రాకపోకలు నిలిపివేసినట్లు హెచ్చరికలు చేశారు.

నీట మునిగిన పంటలు..

రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. వర్షపు నీరు అధికంగా ప్రవహించడంతో రైతులు వేసుకున్న పత్తి పంటలు నేలకొరిగాయి.అదేవిధంగా నీరు ఉధృతంగా ప్రవహి ంచడంతో పంట పొలాల్లో నీరు చేరి వరి పంటలు పూర్తిగా నీట మునిగాయి. వరి పంటలు నీట మునగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.నీట మునిగిన వరి పంటలను పరిశీలించి నష్టపరిహారాన్ని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

చిన్నారుల సందడి..

కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు శనివారం సెలవులు తర్వాత ఆదివారం కావడంతో రెండు రోజులు పాఠశాలలకు వచ్చాయి. వర్షాలు అధికంగా రావడంతో చెరువులు, కుంటలు అలుగులు పారడంతోపాటు వాగులు వంపులు, ఉప్పొంగి పొర్లుతున్నాయి. గ్రామాల్లోని చెరువులు అలుగులు పారుతుండడంతో విద్యార్థులు, యువకులు, చిన్నారులు చెరువుల వద్దకు వెళ్లి పారుతున్న నీటిని చూసి కేరింతలతో సందడి చేశారు.

నవ తెలంగాణ - క్రిష్ణా

మండలంలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో జానయ్య సూచించారు. ఆదివారం మండలంలోని ప్రవహిస్తున్న కృష్ణా నది వరద ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. శిథిలావస్థలోని నివాసాల్లో ఉండరాదన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కృష్ణ మాజీ సర్పంచ్ మహాదేవ్, తిప్పన్న, సాయి ఉన్నారు.

నిండుకుండలా కొండారెడ్డిపల్లి చెరువు..

నవతెలంగాణ - నారాయణపేట

గత రెండు రోజుల నుంచి నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ శివారులో గల కొండారెడ్డిపల్లి చెరువు ఆదివారం ఎగువన కురిసిన వర్షానికి నిండుకుండలా మారి కొండారెడ్డిపల్లి చెరువు అలుగు పార డంతో పట్టణ ప్రజలు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువు నుంచి ఆలుగు పారడంతో నీటి ప్రవాహాన్ని చూసేందుకు పట్టణ ప్రజలు పళ్ళ బ్రిడ్జీ దగ్గర కు ప్రజలు చేరుకొని నీటి ప్రవాన్ని చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సింగారం చౌరస్తా వద్ద రోడ్డు పక్కన ఉన్న చెట్టు విరిగి రోడ్డుపై పడడంతో రాక పోకలకు ఇబ్బందికరంగా మారింది.

ఇళ్లల్లోకి వర్షపు నీరు ..

జిల్లా వ్యాప్తంగ రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పేట మండలంలోని బండగొండ గ్రామంలో రెండు రోజులుగా కురిసిన వర్షానికి వర్షం నీరు, మురుగు కాల్వల నీరు ఇళ్లలోకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగి స్తున్నాయి.మురికి నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. డా. బి ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర వడ్ల వెంకటయ్య ఇంటి లోపలికి వర్షం నీరు చేరడంతో మురికిగా ఇల్లంతా దుర్గందంగా మారిపోయింది. నీరు ఎత్తిపోసే పరిస్థితి లేక పోవడంతో ఇల్లు కుంటల మారిపోయింది. వర్షపు నీరు ఇంటిలో చేరడంతో తినడానికి, పడుకోవడానికి వీలు లేకుండాపోయింది. ప్రభుత్వం వెంటనే పునరావస చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుచున్నారు.

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలం రుద్ర సముద్రం గ్రామానికి వెళ్ళే దారిలో వాగుపై నీరు వెళ్లకుండా అడ్డుగా ఉన్న ముళ్ళ కంపను, మట్టిని పోలీసులు చేసే విధానంతో తొలగించారు. గ్రామానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీసులు జేసీబీ సహాయంతో నీరు వెళ్లకుండా అడ్డుగా ఉన్న ముళ్ళ కంపమట్టిని తొలగించారు. ఆపదలో ఉంటే డయల్ 100 ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు.

కాలనీని పరిశీలించిన ఎమ్మెల్యే..

మక్తల్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలోకి వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కాలనీలో పర్యటించారు. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించో నీరు దిగువకు పోయేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు, కాలనీప్రజలు ఉన్నారు.

నవ తెలంగాణ - మరికల్

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మరికల్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు బురదమయంగా మారాయి. గత ప్రభుత్వంలో మరికల్ బస్టాండ్ కు బస్టాండ్ లో సీసీ రోడ్డు కు నిధులు మంజూరు చేశారు. ఇంతవరకు సీసీ రోడ్డు పనులు కొనసాగలేదు. ే ఇప్పుడున్న ప్రభుత్వం స్పందించి మరికల్ బస్టాండ్ ను సీసీ రోడ్ గా మార్చాలని , ప్రయాణికుల ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని బస్టాండ్‌కుమరమ్మతులు పనులు కొనసాగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.అలాగే మరికల్ పట్టణంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షం మరికల్ పెద్ద చెరువు నీరు రోడ్డు ఎక్కి పారుతున్న నీటిని ఆదివారం డిప్యూటీ కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ అధికారులకు పర్మినెంట్ సొల్యూషన్ చేపట్టాలని ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను ఆర్డీఓ మధుమోహన్ పరిశీలించారు. అనంతరం ధర్మన్న కుంట చెరువు స్థలాన్ని పరిశీలించారు. ఆర్డీఓ మాట్లాడుతూ డ్రైనేజీల పైపుల లో వర్షపు నీరు పోకుండా పోవాల్సిన దారిలో పోకుండా రోడ్డు మీద వస్తున్నాయని చూడడానికి వచ్చినట్లు తెలిపారు.అక్రమ కట్టడాల దారులకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పెద్ద చెరువు ఆక్రమణ పై చెరువుకు ఓపెన్ డ్రైనేజీ అవసరమని అన్నారు. 167 వ జాతీయ రహదారికి నీళ్ల రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి డిప్టి కలెక్టర్ ఆదేశాల మేరకు.. మూడు జేసీబీలతో రోడ్డుపై నిలిచిన నీటిని డ్రైనేజీ పనులను చేపట్టారు. ఇరువైపులా కాల్వ ఏర్పాటు చేయాలని అవసరమైతే శాశ్వత, మరమ్మతుల పనులు చేపట్టాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అవసరమైతే హైడ్రా జిల్లాకు త్వరలో వస్తుందని తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు ఇవ్వాలని తహసీల్దార్ జమీల్‌ను ఆదేశించారు. ఆర్డిఓ మధుమోహన్ గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై మురళి, ఆర్ ఐ శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, సర్వేర్, ఎంపీడీవో పావని, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బీ. వీరన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య, బీసీ సెల్ అధ్యక్షులు సత్తయ్య, రామకృష్ణారెడ్డి, గొల్ల కృష్ణ య్య, మాజీ సర్పంచ్ కె గోవర్ధన్, జీ. గోవర్ధన్, కేడీఆర్, జె మల్లయ్య, బొంబాయి అనుమంతు, రమేష్, ఎం వేణు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులను ఆదుకోవాలి..
- సీపీఐ, రైతు సంఘం, ఏఐటీయూసీ నాయకులు

నవ తెలంగాణ - ధన్వాద

ఇటీవల కురిసిన/ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు పీ. రాములు కోరారు. ఆదివారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రైతుల రూ.2 లక్షల రుణ మాఫీని ప్రతీ రైతుకు అందించాలని, బ్యాంకర్లు కొర్రీలతో రైతులను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను నివారించాలని, రేషన్ కార్డు, పాసు బుక్కు, అకౌంట్ హెూల్డ్ తదితర టెక్నికల్ కారణాలతో రైతుకు రుణ మాఫీని నిరాకరించడం సరైంది కాదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అప్పుల పాలై ఆగమైన రైతులకు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ నిర్ణయం ఎంతో కొంత ఆసరా/ఊతం ఇస్తుందని, ఈ మంచి నిర్ణయాన్ని ప్రతి రైతు ఖాతాకు రూ. 2 లక్షల రుణం మాఫీ సొమ్ము చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు దేవదాస్ , రాము తదితరులు పాల్గొన్నారు.



ధన్వాడలో..


మక్తల్‌లో..


మరికల్‌లో..


నర్వలో..


నారాయణపేటలో..


నారాయణపేటలో..


ఊట్కూర్‌లో..


మరికల్‌లో..


క్రిష్ణాలో..

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ..
45 మందికి జైలు శిక్ష, జరిమానా

- వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

వాహనదారులు మద్యం తాగి డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురికావడంతో పాటు ఇతరులు రోడ్డు ప్రమాదాలకు గురి కావడానికి కారణమ వుతున్నారని తద్వార ఇరువురి కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి చిన్న భిన్నం అవుతున్నాయని కావున ఎవరు కూడా మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని ఎస్పీ టి.శ్రీనివాస రావు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆగస్టు నెలలో పోలీస్ అధికారులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ తనిఖీల్లో పట్టుబడ్డ వారిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా చాలా మందికి జైలు శిక్షలు విధించడం తో పాటు జరిమానాలు విధించడం జరిగిందనీ అన్నారు. ఆగస్టు నెలలో 45 మందికి (ఆలంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో-13 మందికి, కోదండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో-9 మందికి, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో-10 మందికి, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో- 6 మందికి, మానోపాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో-7 మందికి)2 రోజుల నుంచి 8 రోజుల వరకు జైలు శిక్ష విధిస్తూ ఒక్కొక్కరికీ రూ.2వేల చొప్పున గౌరవ మేజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు ఎస్పీ తెలిపారు. వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియ మాలను పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఎవరు కూడా మద్యం సేవించి డ్రైవింగ్ చేసి జైలుకు వెళ్లవద్దని ఎస్పీ సూచించారు.

అంతర్జాతీయ కార్మిక వర్గ స్ఫూర్తి వర్ధిల్లాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు అభివృద్ధి చెందుతున్న సహజ వనరులున్న దేశాలపై చేస్తున్న విధ్వంసానికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉండి సామ్రాజ్యవాదాన్ని ఎదిరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ అన్నారు. ఆదివారం కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. స్థానిక వ్యవసాయ మార్కెట్ లోని గోదాం కార్మికులతో కలిసి ప్రపంచ యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రపంచశాంతి కోసం ప్లే కార్డ్స్ ప్రదర్శించారు. ప్రస్తుతం వేగంగా మారుతున్న పరిణామాలు అల్లకల్లోలంగా ఉన్న ఈనాటి ప్రపంచంలో ప్రపంచ దేశాల మధ్య సంఘీభావం, సమన్వయం అవస రమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కార్మిక వర్గం అభివృద్ధిని కోరుకుంటున్నారని, తిరోగమన విధానాలను బహిష్కరణ విధానాలను కాదన్నారు . అంతర్జాతీయ సంబంధాలు పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం , సమాన అవకాశాలు సహకార ప్రాతిపదికన ఉండాలన్నారు. అంతేగాని సహజ వనరులు ఉన్న దేశాలపై దోపిడీ ఆంక్షలు పెడుతూ ఆధిపత్యం చెలాయించే ధోరణి సరి కాదన్నారు. ఉక్రెయిన్ పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ అనుసరిస్తున్న దమనఖండను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు . కార్మికులు ప్రపంచ శాంతి కోసం అంతర్జాతీయ వర్గ దృక్పథం కలిగి ఉండాలన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా యుద్ధ విరమణ శాశ్వత పరిష్కారం మార్గంగా ముందడుగు వేయాలన్నారు. ప్రపంచ శాంతి కోసం చేసే పోరాటాలలో కార్మిక వర్గం ముందుండి అంతర్జాతీయ కార్మిక వర్గ స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరేష్, సహదేవుడు , కృష్ణ కుమార్ , నంద కిషోర్ , శివ , నరేష్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానంను అమలు చేయాలి

- జేఏసీ చైర్మన్ నాగార్జునగౌడ్
- పెన్షన్ విద్రోహ దినం • భారీ ర్యాలీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి నిరసనగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కేంద్రంలో స్థానిక టీఎన్జీవో భవన్ నుంచి అంబెద్కర్ చౌక్ మీదుగా కృష్ణవేణి చౌక్ దగ్గర మానవహారంతో భారీ ర్యాలీ , నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నాగార్జునగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) 1 జనవరి 2004 ఎన్డీయే ప్రభుత్వం హయాంలో పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) ఆర్డినెన్సు ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశ పెట్టబడి, యూపీఏ హయాంలో 2014 లో చట్టరూపం దాల్చిందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ 1 న ప్రవేశ పెట్టడం జరిగిందని, భద్రత లేని ఈ సీపీఎస్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తుండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కేంద్ర ప్రభుత్వం మరొక్కసారి రాష్ట్ర ప్రభుత్వంను ఉద్యోగులకు ఏ విధమైన పెన్షన్ విధానాన్ని ఎంపిక చేసుకుంటారని ఆప్షన్ కోరగా సీపీఎస్ విధానం నుంచి వైదొలగటానికి మరో అవకాశం మన రాష్ట్రానికి వచ్చినప్పటికీ నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ఆగస్టు 23,2014 న 28 జీవో ద్వారా సీపీఎస్ విధానాన్ని కొనసాగిస్తూ రహస్యంగా అగ్రిమెంట్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ఇటీవల బీ.జే.పీ ప్రభుత్వం ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానం (యూ.పీ.ఎస్)నూతన పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ విధానంలో ఉద్యోగి పూర్తి పెన్షన్ పొందాలంటే 25 సంవత్స రాల సర్వీసు తప్పనిసరి కావడంతో ఎస్సీ , ఎస్టీ, ఓబీసీ, అంగవైకల్యం గల ఉద్యోగులకు హానికల్గించే, ఆరోగ్య కార్డులు, రిటైర్మెంట్ చెల్లింపులపై టాక్స్ విషయంలో స్పష్టత లేని యూ.పీ.ఎస్ విధానాన్ని కాంగ్రెస్ ఎ.ఐ.సీసీ అధ్యక్షులు ఖర్గే పత్రికా ముఖంగా ఖండించారు. ఈ యూ.పీ.ఎస్ విధానంలో ప్రభుత్వ ఉద్యోగుల సొమ్మును షేర్ మార్కెట్లో పెట్టి కార్పోరేట్లకు మేలు చేస్తూ, ఉద్యోగులకు హానిచేసే గ్యారెంటీ లేని పెన్షన్ విధానాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తుండగా సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు జరుగుతున్న నష్టాలను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అధికారంలోకి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్, జారండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని మన తెలంగాణ రాష్ట్రంలో కూడా మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండు లక్షల యాభై వేల ఉద్యోగ కుటుంబాలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ నాగార్జున గౌడ్, కో కన్వీనర్లు టీఎన్జీవో భీమన్న, ఆనంద్, సీపీయస్ యూనియన్ నాగరాజు ,విష్ణు, ఉప్పల శ్రీనివాస రెడ్డి, వన్నవాడ రమేష్, ఎల్లస్వామి, గేజిటెడ్ అసోసియేషన్ ప్రతాప్ రెడ్డి, పీఆర్టీయూ తిమ్మారెడ్డి, వేణుగోపాల్, యూటీఎఫ్ తిప్పన్న, గోపాల్, టీపీఆర్టీయూ తిమ్మప్ప, ఎస్టీయూ లక్ష్మన్న, టీటీయూ బుచ్చన్న, ఎస్జీటీయూ గోపాల్ ,వినోద్, వర్క్‌చార్జ్ ఎంప్లాయిస్ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రా ములు, పెన్షనర్స్ యూనియన్ ప్రభాకర్ ,పరమేశ్వర్ రెడ్డి,అజ్మతుల్లా, పంచాయితీ సెక్రటరీ ఖాజా మీర్, వెంకట్ నారాయణ, హాస్టల్ వార్డెన్ సుధీర్, భాష పండితులు గజేంద్ర, మహేంద్ర, సీపీయస్ బాధ్యులు లక్ష్మి నారాయణ, ప్రతాప్, రమేష్, అంజి, పరుశరాం, ప్రతాప్ రెడ్డి, ఈశ్వర్ ,శ్రీహరి జేఏసీ భాగస్వామ్య సంఘ ప్రతినిధులు చక్రధర్ , ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాగు ఉధృతికి తెగిన తాత్కాలిక రోడ్డు

- నిలిచిన రాకపోకలు, ప్రయాణికులకు తప్పని తిప్పలు



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని నీలహళ్లి పాతపాలెం గ్రామాల మధ్యన ఉన్న వాగు కురుస్తున్న వర్షాలకు వాగు ఉధృతి ఎక్కువై తాత్కాలిక రోడ్డుపై నీరుపారుతుండడంతో కోతకు గురైంది. గత సంవత్సర క్రితం నుంచి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మించారు. అయితే వరద ఉధృతికి రోడ్డుపై నీరు పారుతుండడంతో గత వారం క్రితం ఇదే సమస్య ఎదురవ్వడంతో కోతకు గురై పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును మట్టి పోసి తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు. వాగు ఉధృతి ఎక్కువై కోతకి గురి కావడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవ్సరాలుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టినా ఇప్పటివరకు పూర్తి చేయకుండా అట్టి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అధికారులపై ,పాలకులపై గ్రామ ప్రజలు, ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం తాత్కాలిక మట్టి రోడ్డును నిర్మించి అతి త్వరిలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

భారీ వర్షాల కారణంగా..
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,
రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఆదివారం డీ.జీ.పీ డా. జితేందర్, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లు, పోలీస్ కమిషనర్‌లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను సమీక్షించారు. ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ చేపడుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సంబంధిత జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం, అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంతవరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధ వంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తించేలా చూడాలన్నారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వేలపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల గుండా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో ప్రస్తుత పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ బి.ఎం. సంతోష్‌తో పాటు ఎస్పీ శ్రీనివాస్ రావు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి వీరభద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



అధికారులు అందుబాటులో ఉండాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారీ వర్షాలు నేపథ్యంలో ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ అన్నారు. ఆదివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని బీచ్ పల్లి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణ నీటి ఉధృతి షేక్ పల్లి వాగు పరిసర ప్రాంతాల్లో పరిస్థితిని ఎస్పీ టి.శ్రీనివాస రావు తో కలిసి కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల కారణంగా బీచ్ పల్లి పుష్కర్ ఘాట్ దగ్గర నీటి మట్టం పెరిగినందున, ప్రజలను నీటి లోకి రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పుష్కర్ ఘాట్ వద్ద మత్స్యకారులు చేపల వేటకు వెళ్లడం నిలిపివేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, మరియు ఇతర అన్ని అధికార విభాగాల అధికారులు సమన్వయం తో పని చేసి ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించాలన్నారు. ఎక్కడ ఏం జరుగుతుందో వెంటనే తెలియజేయడానికి సంబంధిత అధికారులందరూ కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పా టు చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎర్రవల్లి సమీపంలో లోని వాగును సందర్శించారు. ఎర్రవల్లి నుంచి ఐదు గ్రామాలకు షేక్ పల్లి, దువాస్ పల్లి, బీ వీరాపురం, ససనూల్, మరియు కరుపాకుల గ్రామాలకు వెళ్లే వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని, ఎర్రవల్లి స్టేజ్ దగ్గర సూచికల బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి అధికా రులకు అవసరమైన నిర్మాణాలు అత్యంత వేగంగా చేపట్టాలని, ప్రత్యేకించి వాగులను మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వాతావరణ పరిస్థితులపై ఎప్పటి కప్పుడు సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ధరణి, ఎంపీడీఓ అజర్ మోహి ఉద్దీన్ , అలంపూర్ సీ.ఐ రవి బాబు, ఆర్ అండ్ బీడీ.వై ఈ.ఈ కిరణ్‌లు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ..

వర్షం కారణంగా వాగులో నీటి ప్రవాహం తీవ్రమైందని, ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ సూచించారు. గురువారం ఉండవల్లి మండలంలోని మెన్నిపాడు వాగు వరద ప్రాంతన్ని ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూవాగును ఎవరూ దాటకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాగు నీటి ప్రభావం, నీటి ఎత్తు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసు కున్నారు. వాహనాల రాకపోకలను నిషేధించి, ప్రజలకు సరైన ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు.వాగులకు దగ్గర లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, పరిష్కరి స్తామన్నారు. వర్ష ప్రభావం తగ్గేవరకు, వాగు దాట వద్దని ప్రజలను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ మనోపాడ్ మండలంలోని నారాయణపురం గ్రామంలో రైల్వే అండర్ పాస్ వద్ద నిలిచిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంలో అండర్ పాస్ దా టడం ప్రమాదకరంగా ఉంటుందని పేర్కొంటూ, అక్కడి నీటిమట్టాన్ని తగ్గించేందుకు మోటార్ పరికరాలు ఉపయోగించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశి ంచారు. దీని శాశ్వత పరిష్కా రాన్ని త్వరలోనే అమ లు చేస్తామని అ న్నారు . ప్రజలు వర్షం ప్రభావం కార ణంగా ఏ విధమైన ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే అధికారుల సహకారం పొందాలని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక మం లో పంచాయతీ సెక్రటరీ, డిప్యూటీతహసీల్దార్ పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లాలో భారీ వర్షాల కారణంగా చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు అనే ఉద్దేశంతో జిల్లా అధికారులందరూ తమతమ పనులలో నిమగ్నమై ఉన్నందున సెప్టెంబర్ 2 సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసిన విషయాన్ని గమనించి జిల్లా ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురికావద్దని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ - ధరూరు

బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ధరూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగాఉండాలని ధరూరు ఎస్సై అబ్దుల్ సుకుర్ సూచించారు. గత రెండు రోజుల నుంచి తుఫాన్ ప్రభావంతో జోగులాంబ గద్వాల జిల్లాలోని విస్తారంగా కురుస్తున్న ప్రజలు, రైతులు తమ తమ వ్యవసాయ పనులతో పాటు ఇతర అత్యవసరపరులు ఉంటే తప్పా బయటకి రావద్దన్నారు. కరెంటు వైర్లు, విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న పూరి గుడిసెలు మట్టి మిద్దెల వల్ల ప్రమాదం పొంచి ఉందని, ఈ విషయం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అవగాహన లేని నిరక్షరాశులయినా పేద ప్రజలను గుర్తించి ఆయా గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీలు, రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో శిథిలావస్థల ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను ఇతర చోట నివసించే విధంగా సహకరించాలని కోరారు. ఈ భారీ వర్షాల వల్ల అమాయక ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అత్యవసరం ఉంటే 100 ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశా రు. వర్షాలు పూర్తిగా తగ్గే వరకు రైతులు తమతమ వ్యవసాయ పొలాలకు ఇతర అవసరాలకు ఎక్కడ వెళ్లకుండా తమ తమ ఇండ్లలో ఉండాలని కోరారు.

ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ ,
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డీకే సుందరాజ్



నవతెలంగాణ - గట్టు

ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ రాజ్ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డీకే సుందరాజ్ అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తవుతున్నా చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా అంబేద్కర్ అభయ హస్తం కోసం విధివిధానాలు తక్షణమే రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్ల మెస్ చార్జీలు పెంచాలన్నారు. ఎన్నికలకు ముందు దళితులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ చేవెళ్లలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను విడుదల చేసిందనీ, ఇది జరిగి ఏడాది గడిచిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచిందని తెలిపారు. అంబేద్కర్ అభయహస్తం కోసం ప్రభుత్వం రూ. 2000 కోట్లు బడ్జెట్‌లో ప్రకటించిందనీ, ఆ పథకం అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. దళితుల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సాంఘిక సంక్షేమ శాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. తక్షణమే పెండింగ్ ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమెల్, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

భౌతిక కాయానికి నివాళి

నవతెలంగాణ - ధరూర్/ గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ కేటీ దొడ్డి మండలం నందిన్నె గ్రామానికి చెందిన కురువ గంగనపల్లి నర్సన్న, గుణల హనుమంతు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంత నాయుడు వారి ఇరువురి స్వగృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్ బండి మహాదేవ్, మహేందర్,మహాదేవ్,నల్లారెడ్డి,పొగాకు ఈరన్న, రాముడు, రాజు, తిరుపతి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను పరిష్కరించాలి

- అఖిలపక్ష నాయకులు
- నేడు కలెక్టర్‌ని కలువనున్న అఖిలపక్షం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌ను కలవనున్నట్లు అఖిలపక్ష కమిటీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అయిజ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని, నీరు, కరెంటు, సిబ్బంది కొరత ఉన్నదని వీటిపై పభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. అయిజ మండలంలోని అనేక పాఠశాలలో టాయిలెట్స్, నీటి కొరత ప్రహరీలు, టీచర్లు, గదుల కొరత తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు సోమవారం కలెక్టర్‌ను కలువనున్నట్లు అఖిలపక్ష కమిటీ పేర్కొంది. గత వారం రోజులుగా అక్షలపక్ష కమిటీ మండలంలోని అనేక గ్రామాల పాఠశాలల సమస్యలను తెలుసుకొని ఎంఈఓ దృష్టికి తీసుకురావడం జరిగింది. తన పరిధిలో లేని సమస్యలను కలెక్టర్‌కి విన్నవించాలని ఎంఈఓ సూచించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు సమయ పాలన పాటించే విషయాన్ని తాను చూస్తానని మిగతా ఆర్థికపరమైన, వ్యవస్థాపరమైన అంశాలను టీచర్ల కొరతను కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. పలు సమస్యలతో పాటు బస్సు సౌకర్యం కల్పించే తక్షణ అవసరం ఉన్న పులికల్లు , ఎమ్మిగనూరు బస్సులు పునరుద్ధరించాలని, లేకపోతే ఆందోళన చేస్తామని పలు గ్రామాల విద్యార్థులు ఆందోళన పడుతున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అఖిలపక్షం తీర్మానించింది.రాయచూరు - అయిజకు తెలంగాణ బస్సులు లేకపో వడంతో దాదాపు 20 గ్రామాల ప్రజలు ,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని కలెక్టర్ , డీఎం దృష్టికి పోవాలని ఆదివారం నిర్వహించిన సమా వేశంలో తీర్మానించారు. వీటితో పాటు అయిజలో ప్రధానమైన వాగుల్లో ఉన్న చెట్లు, మురికి కంపలను తొలగించ పోవడంతో అయిజలోని అనేక ప్రాంతాల్లో ముంపునకు గురవుతున్న విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని అఖిలపక్షం తీర్మానించారు.అన్ని పార్టీలు, సంస్థలు, రైతు, కార్మిక, విద్యార్థి సంఘాలు కలిసి రావాలని అఖిలపక్షం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దండోరా ఆంజనేయులు,నాగర్ దొడ్డి వెంకట రాములు, కురువ పల్లయ్య, మెడికల్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ తాహెర్, రంగు మద్దిలేటి, జగపతి రెడ్డి, మారెప్ప, జోగు కృష్ణ,రంజిత్, నీలకంఠం,రాఘవేంద్ర రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. నిలిచిన రాకపోకలు



నవతెలంగాణ - ఉండవల్లి

తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఆంధ్ర తెలంగాణ రైల్వే బ్రిడ్జి వంతెన నారాయణపురం దగ్గర మునిగిపోవడంతో సమీప గ్రామాల్లోని ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం కురుస్తున్న వర్షానికి జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింగరావు అకస్మాత్తుగా అక్కడి చేరి నిలిచిన నీళ్లను తొలగించేందుకు రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి ఇంజినీరింగ్ శాఖ అధికారులు స్పందించి నీటిని తొలగించేందుకు మోటర్ల ద్వారా ఏర్పాటు చేసి తొలగిస్తామని అడిషనల్ కలెక్టర్‌కు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే మోటర్ సహాయంతో నీళ్ల తొలగించే ప్రయత్నాలు కొనసాగించారు. అనంతరం అమరవాయి వాగు భారీ వరదలకు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసు రెవెన్యూ శాఖ అధికారుల ద్వారా భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు వరద తగ్గిన అనంతరం రాకపోకలు కొనసాగించాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిశుభ్రత పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో డెంగీ, మలేరియా వంట కేసులపై అడిగి తెలుసుకున్నారు. డెలివరీ కేసు లేకపోవడంతో హెల్త్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎటువంటి వైరస్ రాకుండా ఆరోగ్యశాఖ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. మళ్లీ వచ్చేవరకు సమస్యలు ఉండకూడదని సూచించారు. ఈ పర్యవేక్షణలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్, ఆయా పంచాయతీల కార్యదర్శులు , స్థానికులు పాల్గొన్నారు.